విలేఖరులు కావలెను

నర్సీపట్నం, కొయ్యూరు, కేడీపేట, గొలుగొండ, చింతపల్లి, రావికమతం, మాకవరపాలెం, తాళ్లపాలెం.

సెల్: 9393949345



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్



శ్రీ చండికా దేవి ఆలయం సెక్టార్-4, ఎంవీపీ కాలనీ, (ఇసుక తోట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనుక) దర్శించండి


RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 258 విశాఖపట్నం, 2 ఆగస్టు 2022 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur


## గృహనిర్మాణ పనులు వేగవంతంగా ముందుకు సాగాలి



**అమరావతి:** గృహనిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. ఈ సమావేశానికి ఉన్నతాధికారులు హాజరయ్యారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంపై సీఎం సమీక్షించారు. గృహ నిర్మాణం వేగవంతంగా ముందుకు సాగాలని సీఎం అన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమానికి అత్యంత ప్రాధానత్య ఇవ్వాలన్నారు. విశాఖలో ఇచ్చిన ఇళ్ల నిర్మాణ పనులు కూడా వేగంగా జరగాలన్నారు. కాలనీల్లో మౌలిక వసతులపై దృష్టిపెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు.

గృహనిర్మాణ పనులు వేగవంతంగా ముందుకు సాగాలి. నవరత్నాలు పేదలందరికీ ఇళు కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలి. చేసిన పనులకు నిధులుకూడా సక్రమంగా విడుదల చేస్తున్నాం. విశాఖలో ఇచ్చిన ఇళ్ల నిర్మాణపనులు కూడా వేగంగా జరగాలి. విశాఖపట్నంలో ఇచ్చిన 1.24 లక్షల ఇళ్ల నిర్మాణ పనులకు అన్నిరకాలుగా సిద్ధంచేస్తున్నామన్న అధికారులు. అక్టోబరు చివరినాటికి ఇళ్ల నిర్మాణం ప్రారంభమవుతుంది. వీటి నిర్మాణం వేగంగా సాగేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం.

ఆప్షన్ మూడు కింద ఎంపిక చేసుకున్న ఇళ్ల నిర్మాణాలూ కూడా వేగంగా సాగుతున్నాయన్న అధికారులు. ఇళ్ల నిర్మాణంతోపాటు... కాలనీల్లో సమాంతరంగా మౌలిక సదుపాయాల కల్పనా పనులపైన దృష్టిపెట్టాలని సీఎం ఆదేశం. డ్రైనేజీ, నీళ్లు, కరెంటు వంటి మౌలిక సదుపాయాల కల్పన జరగాలన్న సీఎం/. కాలనీల్లో పనుల ప్రగతి సమీక్షించడానికి, సందేహాల నివృత్తికి వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యాన్ని అక్కడనుంచే ఏర్పాటు చేశామన్న అధికారులు. ప్రత్యేకించి ఒక ఫోన్ నంబర్‌ను కూడా అందుబాటులో ఉంచాలన్న సీఎం

**టిడ్కో ఇళ్ల నిర్మాణ ప్రగతినీ సమీక్షించిన సీఎం**

15-20 రోజుల్లో మొత్తం 1.4 లక్షల ఇళ్లు సర్వం సిద్ధం అవుతున్నాయని తెలిపిన అధికారులు. పూర్తి మౌలిక సదుపాయాలతో లబ్ధిదారులకు ఇళ్లు అందించాలన్న సీఎం . రిజిస్ట్రేషన్ల ప్రక్రియనూ వేగవంతం చేయాలన్న సీఎం. టిడ్కో ఇళ్ల నిర్వహణపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాలన్న సీఎం. వీటి నిర్వహణ బాగుండేలా మార్గదర్శకాలు రూపొందించాలని అధికారులకు ఆదేశం.

90 రోజుల్లో ఇంటిపట్టా కార్యక్రమాన్ని సమీక్షించిన సీఎం. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి 2,03,920 మందిని కొత్తగా తేల్చామన్న అధికారులు. వీరిలో ఇప్పటికే లక్షమందికి పట్టాలు అందించామన్న అధికారులు. మిగతావారికీ

(మిగతా 2లో)

## రాష్ట్రపతి ముర్ముతో చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు



భారత రాష్ట్రపతిగా ఇటీవలే పదవీ ప్రమాణం చేసిన ద్రౌపది ముర్మును సోమవారం రాష్ట్రపతి భవన్‌లో పలువురు ప్రముఖులు కలిశారు. భారత రాష్ట్రపతిగా ఎన్నికైనందుకు ఆమెకు అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా సుప్రీంకోర్టు ప్రధాన

(మిగతా 2లో)

## శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా చూడొచ్చు



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఈ నెల 7న శ్రీహరికోట నుంచి ఏఎస్ఎల్వీ-డీ1 రాకెట్ ప్రయోగాన్ని చేపడుతోంది. ఈ ప్రయోగం ఉదయం 9.18 గంటలకు జరగనుంది. ఈ సందర్భంగా ఇస్రో ఓ బంపర్ ఆఫర్ ప్రకటించింది.

శ్రీహరికోటలో జరిగే ఈ రాకెట్ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించాలని కోరుకునేవారికి అద్భుత అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపింది. ఆసక్తి ఉన్నవారు తమ వివరాలను షార్ వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించింది.

అందుకోసం ఓ లింకును కూడా తన ప్రకటనలో పొందుపరిచింది. ఈ లింకు (https://lvg.shar.gov.in/VSCREGISTRATION/index.jsp..) ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని పేర్కొంది.

## రానున్న మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల్లో వర్షాలు విరివిగా కురిసే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ఏపీలోని వాతావరణ పరిస్థితులకు సంబంధించి అమరావతి వాతావరణ కేంద్రం సోమవారం ఒక నివేదికను విడుదల చేసింది. ఆదివారం రోజున ఉత్తర-దక్షిణ ద్రోణి ఏర్పడి దక్షిణ ఛత్తీసగఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమరిన్ వరకు సరాసరి సముద్ర మట్టం 0.9గా ఉండటంతో రానున్న మూడు రోజులపాటు ఏపీలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇది నిన్న రాయలసీమ, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో, ఇవాళ కోస్తా తమిళనాడు, పరిసర ప్రాంతాలకు విస్తరించిందని పేర్కొన్నది.రానున్న మూడు రోజులపాటు ఉత్తర కోస్తా ఆంధ్ర, యానాంలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉన్నది. దక్షిణ కోస్తా ఆంధ్రా ప్రాంతంలో ఒకటి రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. రాయలసీమలో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని, ఇవాళ కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు లేదా ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని, ఒకటి రెండు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇదే సమయంలో మరికొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉన్నది. మంగళవారం నాడు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉన్నదని, ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## పాత నగరంలో పర్యటించిన జివిఎంసి కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పాత నగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించి శుభ్రం చేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నాలుగవ జోన్, 39వ వార్డు పరిధిలోని కోట వీధి, చెర్రీ రోడ్డు తదితర ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ వార్డులో సీజనల్ వ్యాధులపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా తీసుకునే చర్యలను స్వయంగా వివరించారు. ప్రతి ఇంటి ముందు పాత చెక్కలు, వ్యర్థాలు విచ్చలవిడిగా వున్నాయని, వాటిని శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువలలో పూడికలు లేకుండా చూడాలని, మురుగు ఎక్కడా నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంటి పైకప్పులపై ప్లాస్టిక్ కవర్లతో కప్పి ఉన్న ఇల్లు పై వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని ప్రజలకు సూచించారు. చెర్రీ రోడ్డులో రోడ్డుపై అధికంగా ఉన్న వ్యర్థాలు యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్

(మిగతా 2లో)

## కృష్ణా మిగులు జలాల్లో ఏపీ, తెలంగాణ వాటాలు తేలుస్తాం



న్యూఢిల్లీ: కృష్ణా నది మిగులు జలాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య వాటాలను నిర్ధారించే అంశం కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) పరిశీలనలో ఉందని జల శక్తి మంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ కృష్ణా బేసిన్లోని ప్రాజెక్టులలో 75 శాతం నికర జలాలకు మించి ప్రవహించే మిగులు జలాలను రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసేందుకు నిర్దుష్టమైన విధానం రూపకల్పన చేసే బాధ్యతను కేఆర్ఎంబీ రివర్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఆర్ఎంసీ)కి అప్పగించినట్లు తెలిపారు.

వర్షా కాలంలో కృష్ణా నదిపై ఉన్న ప్రధాన ప్రాజెక్టుల నుంచి విడుదలయ్యే మిగులు జలాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు నియంత్రిత పద్ధతిలో పంపిణీ చేసేందుకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)కు చెందిన సాంకేతిక సంఘాన్ని తమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిందని మంత్రి చెప్పారు. అయితే ఉభయ రాష్ట్రాలు దీనికి సంబంధించిన అవసరమైన సమాచారం సమర్పించకపోవడంతో సాంకేతిక సంఘం తనకు అప్పగించిన బాధ్యతను పూర్తి చేయలేకపోయిందని ఆయన పేర్కొన్నారు. ఒక నీటి సంవత్సరంలో కృష్ణా నదిలో లభించే మిగులు జలాలను వినియోగించుకునే స్వేచ్ఛను బచావత్ ట్రైబ్యునల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కల్పించింది. మిగులు జలాల వినియోగం తప్ప వాటిపై ఆంధ్రప్రదేశ్‌కు హక్కు ఉండబోదని ట్రైబ్యునల్ స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం అమలులోకి వచ్చిన తర్వాతఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా ఏర్పడిన నేపథ్యంలో కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల మధ్య ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు చేసేందుకు కృష్ణా జలాల వివాద పరిష్కార ట్రైబ్యునల్ కాలపరిమితిని పొడిగించడం జరిగిందని మంత్రి వివరించారు.

## స్పందన అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి, ఎట్టి పరిస్థితుల్లో రీ - ఓపెన్ కాకూడదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని డి ఆర్ ఓ శ్రీనివాస్ మూర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో డి ఆర్ ఓ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా నిన్న జరిగిన సర్వీస్ కమీషన్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించినందుకు, అందుకు కృషి చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. రేపు 2వ తేదీన జరగబోవు పింగళి వెంకయ్య గారు జన్మదిన మహోత్సవాలు ఉదయం 6 గంటల నుంచి ఆర్కే బీచ్ వద్ద జరుగుతాయన్నారు. దీనికి సంబంధించి సంబంధిత అధికారులు ఏర్పాట్లు గావించాలన్నారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించాలని డిఈఓ కు ఆదేశించారు. హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా అహ్మదాబాద్ నుంచి జిల్లాకు 6.5 లక్షలు జెండాలు రానున్నాయని అన్నారు. వాటిని పంపిణీ చేయటానికి సంబందిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.

ఈ నెల 14వ తేది నుండి జరగబోయే ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీకి ఏర్పాటు గావించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

అనంతరం జి.వి.యం.సి కమిషనర్ లక్ష్మి షా తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించి 240 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో ఆర్ డి వో హుస్సేన్ సాహెబ్, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం

### 8 మంది మృతి, పది మందికిపైగా గాయాలు



**భోపాల్:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. జబల్‌పూర్‌లోని దామోహ్ నాకా సమీపంలోని న్యూ లైఫ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. మరో పది మందికిపైగా గాయపడ్డారు

షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. కాగా, మరణించిన వారిలో ఎక్కువ మంది ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు. ఆస్పత్రిలో చేరిన రోగులను ఇతర ఆసుపత్రులకు తరలించారు.

ఇది భారీ అగ్నిప్రమాదం, ఆసుపత్రిలో చిక్కుకున్న వారందరినీ మా బృందాలు రక్షించాయి. అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణం కావచ్చు" అని జబల్‌పూర్ సిఎస్‌పి అఖిలేష్ గౌర్ మీడియాకు తెలిపారు.

ప్రాణాలు కోల్పోయిన నలుగురి బంధువులకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అలాగే తీవ్రంగా గాయపడిన వారికి రూ.50,000 సాయం ప్రకటించారు. క్షతగాత్రుల చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

"జబల్‌పూర్‌లోని న్యూ లైఫ్ హాస్పిటల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో విలువైన జీవితాల అకాల మరణ వార్తతో హృదయం బాధగా ఉంది. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ తీవ్ర నష్టాన్ని భరించే శక్తిని ఇవ్వాలని, గాయపడిన వారు త్వరగా కోలుకునే శక్తిని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని సీఎం చౌహాన్ చెప్పారు.

"ఇది చాలా బాధాకరమైన సంఘటన, మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. అగ్ని ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని మాజీ సీఎం కమల్ నాథ్ తెలిపారు.


WANTED
ADVERTISEMENT FRANCHISEES
VISAKHA SAMACHARAM
Telugu Daily
(www.visakhasamacharam.com)
(Published since 1990 & having properties worth Ten Crore Rupees) established at Visakhapatnam, Andhra Pradesh along with its Group wish to Award Franchise to Eminent, Talented, Hard working Persons at all the Important TOWNS & CITIES ALL OVER INDIA.
ACTIVITIES
* Advertisements * Real Estate * Solar Connections * Event Managements * Matrimony * Ayurvedic Medicines * Special Traditional Sweets * Cultural Events
Investment : Rs/- 2,00,000/-
Attractive Revenue Assured
Interested Persens only can apply with biodata, present business activities, experience to 8247526179 by whatsapp

(మొదటి పేజీ తరువాయిలు)

## గృహనిర్మాణ పనులు వేగవంతంగా ముందుకు సాగాలి

అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్న అధికారులు. పట్టా ఇవ్వడమే కాదు, లబ్ధిదారుని స్థలం ఎక్కడ ఉందో కూడా చూపించాలన్న సీఎం.

## పాత నగరంలో పర్యటించిన జివిఎంసి కమిషనర్

మాట్లాడుతూ ఎస్ సి కెనాల్ లో పూడికలు తొలగించాలని, వార్డులో రోడ్లు, కాలువలు శిధిలావస్థలో వున్నాయని వాటిని పున:నిర్మించాలని, చెర్రీ రోడ్డులో ఖాళీగా వున్న ప్రాంతంలో పార్కు నిర్మించాలని కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎసిపి వెంకటేశ్వర రావు, కార్యనిర్వాహక ఇంజనీరు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ముర్మూతో చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు

న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ సతీ సమేతంగా సోమవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును తన సతీమణితో కలిసి ఆయన అభినందించారు. ఈ ఫొటోలను రాష్ట్రపతి భవన్ వర్గాలను సోషల్ మీడియాలో విడుదల చేశాయి. ఇదిలా ఉంటే... పలు రాష్ట్రాలకు చెందిన గవర్నర్లు, పలువురు కేంద్ర మంత్రులు కూడా సోమవారం ద్రౌపది ముర్మును కలిసి అభినందనలు తెలలిపారు.

## ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ మేళాకు విస్తృత ప్రచారం కల్పించండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు బీచ్ రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాలులో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ మేళాకు విస్తృత ప్రచారం కల్పించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయన ఛాంబర్ లో విసిసిఐ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్, వారి ప్రతినిధులతో మేళా ఏర్పాటులపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ నిషేధించినప్పటి నుండి వాటి ప్రత్యామ్నాయ వస్తువుల విక్రయాలు, వాటి ప్రచారం విస్తృతంగా చేపట్టవలసి వుందని అందుకు తగిన ఏర్పాట్లను చేయాలని, మేళాకు ఇతర దేశాల, రాష్ట్రాల నుండి కూడా ప్రతినిధులు వచ్చేవిధంగా విస్తృత ప్రచారం చేయడంతో పాటు అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని విసిసిఐ ప్రముఖులు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. పార్కింగ్, త్రాగునీరు, పరిసరాలలో మౌళిక వసతులు కల్పన తదితర అంశాలను పరిగణలోనికి తీసుకొని ఏర్పాట్లు చేయాలని, వచ్చిన సందర్శకులలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ ప్రత్యమ్నాయ మేళా గురించి సామాజిక మాధ్యమాలలో, ఎన్జీఓస్ సంఘాలకు, విశాఖపట్నంలో వున్న అన్ని రంగాలకు, సంఘాలకు కూడా తెలిసేలా ప్రచారం నిర్వహించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎస్ ఎస్ వర్మ, వై. శ్రీనివాస రావు, డిసి(రెవెన్యూ) ఫణిరాం తదితరులు పాల్గొన్నారు.

## భారత్ లో మంకీపాక్స్ భయాలు

కేంద్రం కీలక నిర్ణయం



భారత్ లో మంకీపాక్స్ భయాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. తొలుత కేరళలో వెలుగుచూసిన మంకీపాక్స్ కేసులో ఇప్పుడు పలు రాష్ట్రాల్ని భయపెడుతున్నాయి. దీంతో కేంద్రం కూడా దీన్ని లైట్ తీసుకునే పరిస్థితి లేదు. ఇప్పటికే రాష్ట్రాల నుంచి పెరుగుతున్న డిమాండ్లతో కేంద్రం ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది.

భారత్ లో పెరుగుతున్న మంకీపాక్స్ కేసుల నేపథ్యంలో రోగనిర్ధారణ సౌకర్యాల విస్తరణపై పర్యవేక్షణ, మార్గదర్శకత్వం కోసం, దేశంలో ఇన్ఫెక్షన్ కోసం టీకాను అన్వేషించడానికి కేంద్ర ప్రభుత్వం ఒక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది.

ఇటీవల ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ బృందానికి నీతి ఆయోగ్ సభ్యుడు, గతంలోనూ కరోనా వ్యవహారాలు చూసిన డాక్టర్ వి.కె.పాల్ ను ఛీఫ్ గా నియమించారు. సోమవారం వరకు భారత్ లో 4 మంకీపాక్స్ కేసులు నిర్ధారణ అయ్యాయి. ఇందులో కేరళలో మూడు, ఢిల్లీలో ఒకటి వెలుగుచూశాయి.

గత వారం కేరళలో మంకీపాక్స్ లాంటి లక్షణాలతో ఒక యువకుడు చనిపోయాడు. ఆ తర్వాత రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. మంకీపాక్స్ వైరస్ గురించి ఎలాంటి భయాందోళనలు అవసరం లేదని, వ్యాధిని అదుపులో ఉంచడానికి ప్రభుత్వం గణనీయమైన చర్యలు చేపట్టిందని డాక్టర్ పాల్ ముందుగా సాధారణ ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం 78 దేశాల్లో 18వేలకు పైగా కేసులు నమోదయ్యాయి.

మంకీపాక్స్ ను అరికట్టేందుకు దేశాలు, సమూహాలు, వ్యక్తులు తమలో తాము మాట్లాడుకుని, ప్రమాదాలను తీవ్రంగా పరిగణించి, ప్రసారాన్ని ఆపడానికి, హాని కలిగించే సమూహాలను రక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటే మంకీపాక్స్ వ్యాప్తిని ఆపవచ్చని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ అన్నారు.

# ఎన్టీఆర్ కుమార్తె ఆత్మహత్య..!!



దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నాలుగో కుమార్తె కంఠమనేని ఉమామహేశ్వరి(52)ది సహజ మరణం కాదు. ఆత్మహత్య గా తెలుస్తోంది. తొలుత ఉమా మహేశ్వరి గుండె పోటుతో మరణించినట్లుగా ప్రచారం సాగింది. అయితే, ఉమా మహేశ్వరి ఆత్మహత్యకు పాల్పడినట్లు నిర్ధారణ అయింది. ఈ ఉదయం వరకు బాగానే ఉన్న ఉమా మహేశ్వరి సడన్ గా పడిపోవటంతో కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణించారని భావించారు. దీంతో.. పోలీసులు అనుమానాస్పద మరణం కేసుగా కేసు నమోదు చేసారు.

ఉరి వేసుకొని ఆత్మహత్య..!

అయితే, సహజ మరణం కాదని..తన చున్నీతో ఫ్యాన్ కి ఉరివేసుకొని చనిపోయారని తెలుస్తోంది. మానసిక ఒత్తిడి..అనారోగ్య సమస్యల కారణంగానే ఉమా మహేశ్వరి ఆత్మహత్యకు పాల్పడ్డారని సమాచారం. తన సోదరి మరణ వార్త తెలిసిన వెంటనే సినీ హీరో బాలయ్య సోదరి ఇంటికి వచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు.. లోకేష్.. నందమూరి కుటుంబ సభ్యులు అక్కడకు చేరుకున్నారు. అయితే, ఉమా మహేశ్వరి ఆత్మహత్య చేసుకున్నారనే విషయం తెలిసి నిర్ఘాంతపోయారు.

మానసిక ఒత్తిడి.. అనారోగ్యం కారణాలుగా ఉదయం భర్తను టిఫిన్ చేయమని చెప్పి గదిలోకి వెళ్లిన ఉమా మహేశ్వరి..ఆ తరువాత గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఊహించని పరిణామం తో ఒక్కసారిగా కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. భర్త టిఫిన్ తీసుకొచ్చే సమయంలో లోపలకు వెళ్లి తలుపుకు బోల్ట్ పెట్టుకున్న ఉమా మాహేశ్వరి ఉరి వేసుకున్నట్లుగా గుర్తించారు. దీంతో.. సహజ మరణం కాకపోవటంతో ఉమామహేశ్వరి పార్థివ దేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఉస్మానియా కు తరలించారు. దీంతో..ఆత్మహత్యకు గల



కారణాల పైన పూర్తి సమాచారం సేకరించే ప్రయత్నం జరుగు తోంది.

లోకేష్ -జూనియర్ ఎన్టీఆర్ విషయం తెలిసిన వెంటనే తన మేనత్త ఇంటికి చేరుకున్నారు. విదేశాల్లోని కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అయితే, ఇప్పుడు పోస్టుమార్టం నివేదిక వచ్చిన తరువాత పూర్తి అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే, నందమూరి కుటుంబంలో ఎన్టీఆర్ కుమార్తె ఆత్మహత్య వ్యవహారం ఇప్పుడు షాకింగ్ న్యూస్ గా మారింది. ఆమె మరణాన్ని అనుమానాస్పద మరణంగా పోలీసులు విచారణ ప్రారంభించటంతో నిజా నిజాలు వెలుగులోకి వచ్చే ఛాన్స్ ఉంది.

# గిరి పల్లెల్లో ఈ నెల 15 వ తేదీ నుండి ఫ్యామిలీ డాక్టర్ సేవలు



పాడేరు, (విశాఖ సమాచారమ్): గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణ ఉత్తమ వైద్య సేవలందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15 వ తేదీ నుండి ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలు చేస్తోందని ఐటిడి ఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ స్పష్టం చేసారు . సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో వైద్యారోగ్యశాఖ , ఐసిడిఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ఏజెన్సీలో 36 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని ప్రతీ పిహెచ్సిలో ఇద్దరు వైద్యులు ఉన్నారన్నారు . 199 సబ్సెంటర్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు . ఫ్యామిలీ డాక్టర్ అమలులో బాగంగా పిహెచ్ సిలలో ఉన్న ఇద్దరు వైద్యులను గ్రామ సచివాలయాలు లేదా హెల్త్ క్లీలనిక్ల వారీగా విభజిస్తారన్నారు . సచివాలయం లేదా హెల్త్ క్లినిక్ పరిధిలో ఏరోజు ఎక్కడ వైద్య సేవలు అందించాలనే దానిపై షెడ్యూలు సిద్ధం చేసుకోవాలన్నారు . షెడ్యూలు ప్రకారం రోజుకి ఒక డాక్టరు గ్రామాలను సందర్శించి ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామాల్లో వైద్య సేవలు అందించాల్సి ఉంటుందన్నారు . ఒక వైద్యాధికారి ఆసుపత్రిలో ఉండి ఓపి చూడాలన్నారు . ఎ ఎన్ ఎం , ఆశా వర్కర్ , మిడ్వెల్ హెల్త్ ప్రొవైడర్ వైద్యుడితోపాటు సేవలు అందించాలన్నారు . గర్భిణిలకు , బాలింతలకు వైద్య సేవలందించాలన్నారు . గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించి హైరిస్క్ గర్భిణీలను గుర్తించి ప్రసవానికి వారం రోజులు ముందుగానే బర్త్ వెయిటింగ్ హాలుకు తరలించాలన్నారు . మాతా శిశు మరణాల నివారణకు వైద్య సిబ్బంది , ఐసిడి ఎస్ సిబ్బంది . సమన్వయంతో సేవలందించాలని సూచించారు . అంగన్వాడీ కేంద్రాలు సందర్శించి రక్త హీనతతో బాధ పడుతున్న చిన్నారులను గుర్తించి అవసరమైన సేవలు అందించాలన్నారు . ఈనెల 1 వతేదీ నుండి 15 వతేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు . తల్లిపాల ప్రాముఖ్యత పై తల్లులకు అవగాహన కల్పించాలన్నారు . ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా . బి . సుజాత , అదనపు జిల్లా వైద్యాధికారి డా . కె . లీలా ప్రసాద్ , డి ఐ ఓ డా . ప్రభావతి , పి ఓ డి టిటి డా . భారతి కుమారి , 11 మండలాల సిడిపి ఓలు , మినుములు వైద్యాధికారి డా . ప్రవీణ్ , పిహెచ్సి పరిధిలోని ఎ ఎన్ ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# సీతకొండ బీచ్ వద్ద యువకుడి మృతదేహం లభ్యం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జోడుగుళ్ల పాలెం దరి సీతకొండ బీచ్లో ఆదివారం ఒక యువకుని మృతదేహం కొట్టుకువచ్చింది. దీనికి సంబంధించి ఆరిలోవ హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ హనీఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతిచెందిన యువకుడు చిన్నారి మురళీకృష్ణ(20)తండ్రి శ్రీనివాసరావు పెద్దగంట్యాడలో నివసిస్తారు. యువకుడు చాటెడ్ అకౌంటెంట్ గా విద్యనభ్యసిస్తున్నాడు. శనివారం ఉదయం కంప్యూటర్ క్లాసుకు వెళు తున్నానని ఇంటినుండి బయటకు వచ్చాడు. శనివారం సాయంత్రం 6.45 కు తన స్నేహితురాలికి హ్యాపీ ఫ్రెండ్షిప్ డే మెసేజ్ పంపించాడు. అనంతరం 7 గంటల సమయంలో సిటీలో వున్నాను.



వచ్చేస్తాను అని తండ్రికి పోన్ చేసి చెప్పాడు.ఎంతకీ రాకపోవడంతో 9 గంటలకు మళ్ళీ తన కుమారునికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. దీనితో అనుమానంతో స్నేహితులను, బంధువులను సంప్రదించినా ఎవ్వరూ రాలేదని చెప్పారు. ఆదివారం ఉదయం న్యూ పోర్ట్ పోలీసు స్టేషన్లో మిస్సింగ్ కేసుగా పిర్యాదు చేసారు. కాగా ఆదివారం సాయంత్రం సీతకొండ బీచ్ తీరంలో యువకుని మృతదేహం తేలడంతో దర్యాప్తు చేయగా న్యూ పోర్ట్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదైన యువకుని మృతదేహంగా తెలియవచ్చింది.కాగా యువకుని మృతదేహంపై పూర్తిగా బట్టలు లేకపోవడంపై ఎలా చనిపోయాడనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల పిర్యాదుతో ఆరిలోవ సిఐ ఇమ్మనియేలు రాజు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ హనీఫ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కె. జి.హెచ్ కు తరలించామని పేర్కొన్నారు.




మంగళవారం 2-8-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం వర్ష రుతువు
శ్రావణ మాసం

పంచాంగం

తిథి : శు. పంచమి తె. 05.41
నక్షత్రం : ఉత్తర సా. 05.25 వ.
వర్జ్యం : రా. 02.03 ల 03.41 వ.



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607


## వరద బాధితులకు సేవా భారతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



పాడేరు/చింతూరు, (విశాఖ సమాచారమ్): కునవారం మండలం అభిచర్ల లో సోమవారం సేవ భారతి ఆధ్వర్యంలో వరద గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది, ఇందులో భాగంగా కూనవరం మండలం లోని అభిచర్ల గ్రామంలో 64 పేసెంట్స్ మరియు లింగ పురం గ్రామంలో 34 మంది పేసెంట్ లకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులను ఇవ్వడం జరిగింది, రాబోయే రెండు రోజుల్లో మిగిలిన ముంపు గ్రామాల లో ఈ వైద్య శిబిరాలు కొనసాగుతాయి, ఈ కార్యక్రమంలో డాక్టర్స్ Dr. రామ్ కుమార్, Dr. సూరజ్ గారు,యూత్ ఫర్ సేవ సభ్యులు పుండరికాక్ష గారు, మెడికల్ డిస్పెన్సర్ శ్రీను గారు అలానే బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు తుర్రం. అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## జగన్ పాలనలోనే అభివృద్ధి: విజయనిర్మల



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12వ వార్డు పెద్దగదిలి కొండవల ప్రాంతంలో సచివాలయం సింహగిరి కాలనీ,21086032 పరిధిలో స్థానిక కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ ఆధ్వర్యంలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల ప్రతి గడపకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేశారని ఆనిదులతో కొండవల ప్రాంతంలో కావలసిన వసతులు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. సచివాలయ సిబ్బంది ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మందా రెడ్డి , కన్నేటి సుబ్బారెడ్డి ,దుళ్లి రఘు,బొట్టా కనకరాజు, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ బాయన మీనాక్షి స్థానిక సంఘం అధ్యక్షులు బొట్టా అప్పలరాజు సుజాత, కొండామ్మ, వినోద్, వెంకటరావు, జోతి ప్రకాష్, బంధం శ్రీను, తదితర బూత్ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఆర్ లు పాల్గొన్నారు .

# జగన్మోహిని కమెడియన్ సారధి కన్నుమూత

తెలుగు చిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. తన కామెడీతో తెలుగు చిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర వేసుకున్న ప్రముఖ కమెడియన్ సారధి గారు నేడు కన్నుమూయడంతో ఇండస్ట్రీలో ఒక్కసారిగా విషాదఛాయలు అలముకున్నాయి. ఎన్నో వైవిధ్యమైన చిత్రాలతో ఆకట్టుకున్న సారథి అంటే తెలియని సినీ ప్రముఖులు ఉండరు. కేవలం ఒక నటుడిగానే కాకుండా ఆయన చిత్ర పరిశ్రమలో ఎన్నో సంక్షేమ కార్యకలాపాల్లో కూడా పాల్గొన్నారు. సినిమా పరిశ్రమకు ఆయన చేసిన సేవ ఎన్నటికీ మరువలేనిది అని చాలామంది సినీ ప్రముఖులు చెబుతూ ఉంటారు.

**ఉదయమే కన్నుమూత**

గత కొంతకాలంగా వయసు రీత్యా కొంత అనారోగ్యంతో బాధపడుతున్న సారథి నేడు ఉదయం హైదరాబాదులోని సిటీ న్యూరో సెంటర్ హాస్పిటల్ లో కన్నుమూశారు. ఆయన పూర్తి పేరు కడలి జయ సారథి. ఇటీవల 83వ వసంతంలో అడుగుపెట్టిన ఆయన హఠాత్తుగా కన్నుమూయడం అందరిని షాక్ గురి చేసింది. సినిమాలకు స్వస్తి చెప్పిన అనంతరం ఆయన ఎక్కువగా తన సొంత గ్రామంలో వ్యవసాయానికి సంబంధించిన పనుల్లో బిజీ అయిపోయి ఆనందంగా జీవనాన్ని కొనసాగించారు. ఇక ఇటీవల కొంత అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు హాస్పిటల్ లో జాయిన్ చేశారు.

**372 చిత్రాలు**

1960లో సీతారామ కళ్యాణం అనే సినిమాతో వెండితెరకు పరిచయమైన సారది గారు ఆ తర్వాత అనేక సినిమాల్లో హాస్య పాత్రల్లో కనిపించి ఎంతగానో మెప్పించారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఆయన దాదాపు 372 సినిమాల్లో నటించారు. ఇక సినిమా పరిశ్రమకు ఆయన ఎంతో ఉపయోగపడ్డారు అని చెప్పాలి. ముఖ్యంగా అప్పట్లో తెలుగు చిత్ర పరిశ్రమ అంటే మద్రాసులోనే ఉండేది ఇక సీనియర్ నటీనటులు అందరూ కూడా ఎలాగైనా తెలుగు రాష్ట్రంలోనే తెలుగు చిత్ర పరిశ్రమ ఉండాలి అని చేసిన కృషికి ఆయన కూడా అందులో క్రియాశీలకంగా వ్యవహరించారు.

**నటన రంగంలో ఆయన సేవలు**

మద్రాసు నుండి తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్ కు వచ్చిన తర్వాత ఇక్కడ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ బలపడడంలో కూడా ఆయన పాత్ర ఎంతో ఉంది. ఆంధ్రప్రదేశ్ సినీ



కార్మికుల సంస్థకు కూడా ఆయన వ్యవస్థాపక కోశాధికారిగా కూడా పనిచేశారు. నాటక రంగంలో ఆయన ఎన్నో సేవలు చేశారు. నరసింహ రావు, రేలంగి, వెంకట్రామయ్య, బి.పద్మనాభం వంటి మహానటులతో కూడా ఆయన నాటక రంగంలో కలిసి నటించారు.

**ఆ సినిమాతో ఎక్కువ గుర్తింపు**

ఇక సారధి నటించిన సినిమాల్లో ఎక్కువగా అందరికీ గుర్తుండిపోయేది మాత్రం జగన్మోహిని అనే చెప్పాలి. విఠలాచార్య దర్శకత్వంలో 1978లో వచ్చిన జగన్మోహిని సినిమాలో అప్పట్లో సెన్సేషన్ క్రియేట్ చేసింది. అందులో సారది దెయ్యాలను చూసి భయపడే విధానం ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. అంతేకాకుండా మన ఊరి పాండవులు, కోతల రాయుడు, భక్త కన్నప్ప ఇలా ఎన్నో సినిమాల్లో ఆయన చేసిన హాస్య పాత్రలు ఎన్నటికీ కూడా మర్చిపోలేనివి.

**నిర్మాతగా కూడా:**

అయితే సారధి గారు కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగా కూడా కొన్ని సినిమాలను నిర్మించారు. ధర్మాత్ముడు. అగ్గిరాజు, శ్రీరామచంద్రుడు అనే చిత్రాలను నిర్మించిన ఆయన మంచి విజయాలను సొంతం చేసుకున్నారు. అలాగే సారధి గారికి ఆయన కృష్ణంరాజు గారు నిర్మించిన చాలా సినిమాలకు మ్యూజిక్ సిటింగ్స్ లో పాల్గొంటు పనులను దగ్గరుండి చూసుకునేవారు.

**కృష్ణంరాజుతో అనుబంధం**

ముఖ్యంగా రెబల్ స్టార్ కృష్ణంరాజుతో సారథి ఎంతో సన్నిహితంగా ఉండేవారు. కృష్ణంరాజుతో తరచుగా ఆయనతో ఒక సోదర భావంతో కనిపించేవారు. ఇక తెలుగు చిత్ర పరిశ్రమలో పేద సినీ కార్మికులకు కూడా ఆయన చాలాసార్లు అండగా నిలిచారు. ముఖ్యంగా చిత్రపురి కాలనీ నిర్మాణంలో కూడా సారది కీలకపాత్ర పోషించారు. ఇక హఠాత్తుగా ఆయన మరణించడంతో సినీ ప్రముఖులు అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ కూడా తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 2-8-2022

## వివేచన

ఏది ఏమిటో అర్థం చేసుకోవడాన్ని వివేచన అంటారు. మనం తెలివైనవాళ్లమి అనుకుంటూనే అనేక విషయాలను తెలుసుకోకుండా వదిలేస్తున్నాం. మనసుకి ఏదినచ్చితే దానినే జీవితంలో ముఖ్యమైన విషయంగా భావించి ఇంకా అనేకమైన విషయాలను పట్టించుకోకుండా వదిలేస్తున్నాం. ఈ కారణంగా మనకి తెలియకుండానే ఎంతో విలువైన ఆర్థిక, ఆధ్యాత్మిక, జ్ఞాన సంపదను కోల్పోతున్నాం.

మనలో చాలామందికి వివాహాలకు, ఇతరత్రా ముఖ్యమైన వేడుకలకు హాజరవడం సరదా. ఎంతోమంది దానిని బాధ్యతగా కూడా భావిస్తారు. కానీ తమ బంధుగణంలో ఎవరెవరు ఎలా జీవిస్తున్నారు? ఎవరి ప్రగతి ఎలా ఉంది?, ఎవరికి ఏ అవసరం ఉంది, ఎటువంటి కష్టం ఉంది? అనేది తెలుసుకోవడానికి ఎంత మాత్రమూ ప్రయత్నించరు. కాకతాళీయంగా ఇటువంటి విషయాలు తెలిసినప్పుడు దానిని ఒక సమాచారం కింద భావిస్తారేగాని అటువంటి సందర్భాలలో తమ పాత్ర ఏమిటో తెలుసుకోవడానికిగాని, మిగిలిన బంధుగణంతో కలిసి చర్చించడానికిగాని, ఏదో విధంగా ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికిగాని ముందుకురారు.

గతంలో ప్రతీ గ్రామంలోను అభ్యుదయ సంఘాలు, గ్రామ పరిరక్షణ సంఘాలు వంటివి ఏర్పాటు చేసి గ్రామం కోసం తమవంతు బాధ్యతలు నిర్వర్తించేవారు. తదుపరి కాలంలో నైబర్ హుడ్ కమిటీలు అంటూ ఇరుగుపొరుగువారిని కలుపుతూ ప్రభుత్వమే కొన్ని సంఘాలను ఏర్పాటు చేసేది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలను ఈ సంఘాలు కూలంకుషంగా చర్చించేవి. తమ అభిప్రాయాలను సుస్పష్టంగా విపులీకరించి తమ స్థానిక నాయకులకు లేదా ఉన్నతాధికారులకు మహాజరు రూపంలో లిఖితపూర్వకంగా సమర్పించేవి. వాటిపై ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా పరిశీలన జరిపి తగిన విధంగా స్పందించేవి.

కాలక్రమేణా ఇరుగుపొరుగులమధ్య అనుబంధం, బంధువులమధ్య బాధ్యతాయుత బాంధవ్యం క్రమక్రమంగా అంతరించిపోతున్నాయి. సాటివారిని ఆదుకోవాలనుకునేవారు ఎవరైనా ప్రతిపాదనలు చేసినా మిగిలినవారు స్వార్థంతో వాటిని వ్యతిరేకిస్తున్నారు. ఇతరులకు సహాయం చేయడం, కష్టంలో ఉన్నవారిని అన్నివిధాలుగాను ఆదుకోవడం, పిల్లలను, యువతీ యువకులను వారి జీవితోన్నతికొరకు సంఘటితంగా తోడ్పడి పైకితీసుకురావడం అనే ఆచారవ్యవహారాలు అంతరించిపోతున్నాయి. గతంలో ఒక గ్రామంలో ఒక వ్యక్తి మరణిస్తే గ్రామంయావత్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ అన్నివిధాలా సహకరించేది. పట్టణాలలో కూడా కనీసం ఆ వీధిలో ఇటువంటి స్పందన ఉండేది. బంధువులలో అయితే అడగకుండానే అన్నివిధాలా సహాయం జరుగుతూ ఉండేది. క్రమక్రమంగా ఇటువంటి పరోపకారత్వం నేతి బీరకాయలో నెయ్యి చందంగా మారిపోయింది. శుష్కవచనాలు, వాట్సాప్ సందేశాలు జనుల అల్పత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

సొంతలాభము కొంతమానుకు పొరుగువానికి తోడ్పడవోయ్ అని గురజాడ అప్పారావు గారు 150 సంవత్సరాల క్రితం సమాజానికి ఉద్బోధించారు. ఈ గుణం మనుష్యులలో సుగుణంగా భావించబడుతుంది. దీనిని పెంపొందించుకోవలసిన అవసరం ఇప్పుడు మనమధ్య ఉంది. పరోపకారం, పరస్పర అభివృద్ధి, ఇతరులను అర్థం చేసుకోవడం, ప్రోత్సహించడం, అన్యాయాలను, అరాచకాలను సంఘటితంగా ఎదుర్కోవడం మళ్లీ మొదలవ్వాలి. ఉద్యమాలు వ్యక్తిగత స్వార్థంతో కాకుండా నూరుశాతం నిజాయితీగా ప్రజాసంక్షేమం కోసమే జరగాలి.

రాజకీయం దేశాభివృద్ధి కోసం మాత్రమే వినియోగపడాలి కానీ తమ ప్రత్యర్థులను, ప్రశ్నించే వారిని, తమకు అడ్డుగా ఉన్నవారిని తొలగించుకునేందుకుకాదు. ప్రభుత్వ అధికారులు పాలకుల చేతిలో కీలుబొమ్మల్లా కాకుండా తమదైన అస్థిత్వంతో విధినిర్వహణ చేసినప్పుడు ప్రజలకు ప్రజాస్వామ్య పరిపాలనయొక్క ఫలాలు తప్పక లభించగలవు. అలాకాకుండా పరిపాలనా అనే చట్టబద్ధమైన దండం దుర్వినియోగపరచబడితే అది ప్రజాస్వామ్యానికే కళంకం తీసుకువస్తుంది. ఆదివారం రాచకొండ సంస్మరణ సభలో దేశప్రధాన న్యాయమూర్తి సెలవిచ్చినట్లుగా న్యాయం సామాన్యుడి వద్దకు కోరకుండానే చేరగలిగితే దానిని రామరాజ్యంఅని, సుపరిపాలనఅని అంటారు. సమాజం తమ సుఖాలకు, సంతోషాలకు, ఆర్జనకు, స్వార్థ ప్రయోజనాలకు తమ జీవితాన్ని పరిమితం చేసుకోకుండా సమాజంకోసం కూడా ఆలోచించి పనిచేస్తే అది తమకు వ్యక్తిగతంగాకూడా ఎంతో మేలుచేస్తుందనే రహస్యాన్ని వివేచనాశక్తి మాత్రమే అవగతం చేయగలదు.

## 79వ వార్డులో బిఎల్‌సి ముసుగులో అక్రమ కట్టడాలు



పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79వ వార్డు పరిధి లంకెలపాలెం గ్రామం రామాలయం వీధి సమీపంలో కొందరు వ్యక్తులు బిఎల్‌సి ముసుగులో 170 గజాల స్థలంలో అక్రమంగా ఇళ్లు నిర్మిస్తున్నట్లు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం జీవీఎంసీ ప్లానింగ్ అధికారులకు తెలియదు అనుకోడానికి వీలులేదు.

ముందుగా బిఎల్‌సి లోన్ అనుమతులు పూర్తయ్యాకే ఇంటి నిర్మాణం చేపట్టాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం ఎటువంటి అనుమతులు లేకుండా 107 గజాల్లో నిర్మించాల్సిన ఇళ్లు ఏకంగా 170 గజాల్లో నిర్మిస్తున్నా జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడంలేదు.

## ప్రజల ఆహార భద్రతకు తూట్లు పొడుస్తున్న ప్రభుత్వం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ రెడ్డి పుణ్యమా అని పేదలు కడుపునిండా అన్నం తినే పరిస్థితులు నశించాయని తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రేషన్ షాప్ ల నిర్వీర్యంపై మండల డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ కి వినతిపత్రం సమర్పణలో కోరాడ రాజబాబు కోరారు. ఇంటింటికి సరుకుల పంపిణీ అని, సన్నబియ్యమని అనేక రకాలుగా మాయమాటలు చెప్పిన జగన్ రెడ్డి ఒక్కమాట కూడా నిలబెట్టుకోలేక పోయారని అన్నారు. సరుకుల పంపిణీ వాహనాలు వద్ద పెద్దపెద్ద క్యూ లైన్లో నిలబడి సరుకులు తీసుకుంటున్నారని కోరాడ రాజబాబు అన్నారు. కరోనా కాలం నుండి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం కూడా గత నాలుగు నెలలుగా ఇవ్వడం లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో రేషన్ దుకాణాలు ద్వారా బియ్యం, పంచదార, కందిపప్పు, ఆయిల్, గోధుమ పిండి, జొన్నలు, రాగులు వంటి చిరు దాన్యాలతో పాటు మహిళలకు శానిటరీ పాడ్స్ 8 రకాల వస్తువులతో ఇచ్చేదని అన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదని చెప్పారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు మాట్లాడుతూ ప్రజల ఆహార భద్రతకు జగన్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో బియ్యం, పంచదార, కందిపప్పు తప్ప మరేమి ఇవ్వడం లేదని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా ప్రతీ పేద కుటుంబం ఏ మతం పండగలో అయినా పిండివంటలు తినాలనే ఉద్దేశ్యంతో సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక, రంజాన్ తోఫా వంటివి ఉచితంగా అందించేవారని అన్నారు. రేషన్ బాధలు తప్పించు కోనేందుకే ఏదో కారణం చెప్పి రేషన్ కార్డులు తొలగిస్తున్నారని, ఇది మంచిపద్దతి కాదని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో 1,2,4 వార్డు అధ్యక్షులు తమ్మిని సూరిబాబు, బడికంతం నీలకంతం, పాసి నర్సింగరావు, మాజీ జడ్పీటీసీ సరగడ అప్పారావు, నాయకులు పిట్టా సురేష్, జనరల్ సెక్రటరీ గొలగాని నరేంద్ర కుమార్, భీమిలి ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగేశ్వరరావు, మారోజు సంజీవ కుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లజీ, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, పాసి త్రినాధ్, సిద్దార్థ వర్మ, సంకురుబుక్త జోగారావు, పుక్కళ్ళ లక్ష్మి కుమారి, నెక్కెళ్ళ వెంకటరావు, కందుల సుందర్ రావు, పిల్లా తాతారావు, వాడమొదలు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే టోర్నమెంట్లో బాలబాలికలు ప్రతిభ



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో జరిగిన సౌతిండియా కరాటే టోర్నమెంట్ లో భీమిలి మండలం నాలుగో డివిజన్ కు చెందిన జెన్ షిటోర్యూ కరాటే డూ అసోసియేషన్ బాలబాలికల పాల్గొని వివిధ విభాగాల్లో పలు పథకాలను సాధించారని ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ ఇన్స్ట్రక్టర్ సెన్సై వాసుపల్లి శ్రీహరి తెలియజేశారు.

బాలికలు కటా అండర్ 8, అండర్ 9, అండర్ 10 విభాగాలలో దౌలపల్లి సాయి హస్విత, కారి రేష్మ, కారియోగిత కాంస్య పతకాలు సాధించగా, కుమిటే విభాగంలో కారిరేష్మ సిల్వర్ మెడల్ సాధించింది.

బాలుర విభాగంలో, అండర్ 8 కటా విభాగంలో వాసుపల్లి జాయ్ వెంకట్ వైభవ్, కాంస్య పతకం, అండర్ 9 కటా విభాగంలో గరికిన మైత్రేష్ రజత పతకం, కుమిటే విభాగంలో కాంస్య పతకం సాధించగా మైలపల్లి జశ్వంత్ అనీష్ కుమార్ కాంస్య పతకం సాధించడం జరిగింది అండర్ 10 కటా కుమిటే విభాగంలో గరికిన యజ్ఞేష కాంస్య పతకాలు సాధించగా అండర్ 11 కటా విభాగంలో మైలపల్లి కేశవ్ అవినాష్ కుమార్ కటా విభాగంలో రజత పతకం సాధించడం జరిగింది.

## ఉషూ పోటీలలో ప్రతిభ కనబరిచిన విశాఖ క్రీడాకారులు




చోడవరం, (విశాఖ సమాచారమ్): జూలై 30 ,31 వ తారీకు గుంటూరు నల్లపాడు లో జరిగినటువంటి ఎనిమిదవ రాష్ట్రస్థాయి జూనియర్ ఉషూ పోటీలలో ప్రతిభ కనబరిచిన విశాఖపట్నం జిల్లా జూనియర్ క్రీడాకారులు పలు పతకాలు కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉషు అసోసియేషన్ ప్రెసిడెంట్ బాపిరాజు గారు, జనరల్ సెక్రటరీ మోహన్ ముత్యాల రావు గారు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరసింహారావు గారు మరియు ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వరరావు గారు అభినందించారు. పతకాలు సాధించిన క్రీడాకారులు ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 5వ తారీఖు వరకు కేరళ కాళీకట్లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జాతీయ రిఫరీ ఆర్ వెంకటేష్, కోచ్ లు దినేష్ ,రమ్య ,పుల్లేటి గణేష్ ,కోటి తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ రామారావు సేవలు చిరస్మరణీయం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఏఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ వివి రామారావు ప్రథమ వర్ధంతి సభ సోమవారం ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించారు ముందుగా ఏఐటీయు సీ అనకాపల్లిజిల్లాకన్వీనర్ వై.ఎన్.భద్రం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ వివి రామారావు విద్యార్థి దశ నుంచే ఉద్యమాలు బాట పట్టి విశాఖ నగరంలో కార్మిక వర్గ నాయకుడిగా నాలుగు దశాబ్దాల పాటు విశాఖపట్నం పోర్ట్ కార్మికుల ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారంలో ఆయన చొరవ చూపారని విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ మెంబర్ గా ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా ఆల్ ఇండియా పోర్టు వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీగా అనేక ఉన్నత పదవులను నిర్వహించారని తాను నమ్ముకున్న కార్మిక వర్గ పోరాట యొక్క సిద్ధాంతాన్ని కట్టుబడ తుది శ్వాస విడిచే వరకు ఏఐటీయూసీ అల్ ఇండియా ఉపాధ్యక్షులుగా సేవలు అందించాలని విశాఖ పోర్టు.విశాఖ స్టీల్ ప్లాంట్ చిట్టీవలస జూట్ మిల్లు కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అనేక చారిత్రానికి పోరాటాలకు నాయకత్వం వహించారని అన్నారు ఆ మహానేత లేని లోటు పూర్తి చేయలెమని వారి చూపిన మార్గంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఏఐటీయూసీ పోరాటాలు సిద్ధమవుతుందని అన్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ,కార్మికులు అల్లం.శంకర్, పి.రాజు, త్రినాద్, అప్పారావు, సూర్యనారాయణ, సతీష్, చిట్టిబాబు, శ్రీనివాస్, చల్లా. రామారావు, లక్ష్మి,తోవివిదకార్మికసంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా అధిష్టానం చుక్కాకు తీరని అన్యాయం



పరవాడ, ( విశాఖ సమాచారమ్): పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం పరవాడ గ్రామ సీనియర్ వైకాపా నాయకులు, మాజీ సర్పంచ్ అయినా చుక్క రామునాయుడు కు వైకాపా అధిష్ఠానం తీరని అన్యాయం చేసిందని మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అంటున్నారు. గడిచిన అసెంబ్లీ, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో పరవాడ మండలం నుంచి పార్టీలో వ్యతిరేకత ఉన్న కార్యకర్తలు, నాయకులను బుజ్జగించి ఒక తాటిపైకి తీసుకువచ్చి పార్టీ గెలుపుకు అహర్నిశలు కృషి చేసి ముఖ్య పాత్ర పోషించిన చుక్కాకు పార్టీలో సరైన గుర్తింపు లభించలేదని సొంత పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. గత సర్పంచ్ ఎన్నికల్లో ఒకే పార్టీ నుంచి పోటీ తత్వం ఉండటంతో ఎలాగైనా ఒకరిని విరమింప చేయాలనే ఉద్దేశంతో అప్పటి పరిస్థితుల బట్టి చుక్కాకు పెందుర్తి మార్కెటింగ్ చైర్మన్ పదవి ఇప్పిస్తామని పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజు నిండు సభలో, గ్రామ ప్రజలు, మండల నాయకులు కార్యకర్తల నడుమ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాటకు గౌరవించి పార్టీలో విభేదాలు రాకూడదనే ఉద్దేశంతో గ్రామం మరింత అభివృద్ధి కొరకు పోటీ నుంచి తప్పుకోవడం జరిగింది. కానీ నేడు వైకాపా ప్రభుత్వం జీవోలు పేరుతో మూడోసారి కూడా పాత వ్యక్తులనే మార్కెట్ చైర్మన్ గా కొనసాగించాలని చెప్పటంతో చుక్కాకు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఇప్పటికైనా చుక్కా విషయములో ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం న్యాయం చేస్తారో లేక అన్యాయం చేస్తారో ఎదురు చూడాల్సిందే.

## టీసీఎఫ్ హెల్పింగ్ హాండ్స్ స్నేహితుడికి సహాయం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): టీ.సీ.ఎఫ్ హెల్పింగ్ హ్యాండ్స్ , సిబియం బ్యాచ్2000-2001ఆధ్వర్యంలో మరో సహాయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వాళ్ళతో చదువుకున్న స్నేహితుడు సమ్మిడి లక్ష్మణ్ కు రోడ్డు ప్రమాదం లో కాలు ఏముక విరగడం తో బాధపడుతున్న విషయం తెలిసి వాళ్ళ ఇంటికి వెళ్ళి వాళ్లకు 2 నెలకు కావలసిన నిత్య అవసర వస్తువులను మరియు అతనికి మెడిసిన్స్ కోసం రూ.15000/- ల ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు కందివలస సురేష్, యర్ర శ్రీనివాస్,అవనాపు అచ్చిబాబు, యలమంచిలి మురళీ, పటేల్, వెంకటరమణ, కె.సిచ్.రామకృష్ణ,రాజేష్, కె.రామకృష పాల్గొన్నారు.

## వైఎస్సార్ పెన్షన్లు అందజేత



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13 వార్డు పరిధిలో ఆరిలోవ శివాజీ నగర్-2 సచివాలయం-9 కొత్త పెన్షన్లు ను స్థానిక వార్డు కార్పొరేటర్ తెల్ల సునీత సత్యనారాయణ అర్హులైన వారికి అందజేశారు.

ఈ సందర్భంగా కార్పొరేట్ సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో 13వ వార్డులో 81 నూతన పెన్షన్లు మంజూరు అయ్యాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వాలంటీర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి వీర్రాజు, బేతా దుర్గారావు, సుబ్బారావు, పి.శ్రీను, పోలరావు ,శంకర్ ,కేబుల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయలు, పండ్లు మహిళల ఆరోగ్యానికి మేలు చేస్తాయి



స్త్రీలు పురుషుల కంటే ఎక్కువ ఆయుష్షును కలిగి ఉన్నప్పటికీ, వారికి కూడా ఎక్కువ ఆరోగ్య పరిస్థితులు ఉంటాయి. అదే విధంగా స్త్రీలు, పురుషుల కంటే ఎక్కువ బలమైన రోగనిరోధక వ్యవస్థలను కలిగి ఉంటారు. వారు ఆటో ఇమ్యూన్ పరిస్థితుల యొక్క 80% మూలాన్ని కూడా కలిగి ఉంటారు. అల్జీమర్స్ వ్యాధి, వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత వంటి అనేక న్యూరోడెజెనరేటివ్ వ్యాధులు పురుషుల కంటే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయి.

జీవనశైలి కారకాలు మరియు ఎండోక్రైన్ వ్యత్యాసాల వంటి అంతర్గత కారకాల ద్వారా ఆక్సీకరణ ఒత్తిడికి గురయ్యే వివిధ స్థాయిల నుండి ఈ తేడాలు ఉత్పన్నమవుతాయని కొన్ని పరిశోధనలు తెల్పాయి. ఇదే జరిగితే, ఆహారంలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ ఎలిమెంట్స్ ఆక్సీకరణ, ఇన్ఫ్లమేటరీ ఒత్తిడిని తగ్గించడానికి తద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి నిరపాయమైన మార్గం.

**కెరోటినాయిడ్లు ఎందులో ఎక్కువ:** పండ్లు, కూరగాయలు అధికంగా ఉండే ఆహారం కెరోటినాయిడ్లు ఎక్కువగా ఉంటాయి. కెరోటినాయిడ్లు పండ్లు, కూరగాయల యొక్క స్పష్టమైన రంగులకు కారణమవుతాయి. ఆరోగ్యకరమైన వృద్ధాప్యం, దీర్ఘాయువుతో సంబంధం కలిగి ఉంటాయి. కెరోటినాయిడ్ల వల్ల యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ యాక్టివ్ గా ఉంటాయి.

**కెరోటినాయిడ్ల ఆరోగ్య ప్రయోజనాలు:** 30 ఏళ్ల వయస్సు స్త్రీలలో తక్కువ ఎముక ఖనిజ సాంద్రతను గుర్తించవచ్చు. మెనోపాజ్ తర్వాత వేగవంతం చేస్తుందని పరిశోధకులు గుర్తించారు. కొన్ని కెరోటినాయిడ్స్ ఎముకల నష్టాన్ని నెమ్మదిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. టొమాటోల్లో లైకోపీన్, అలాగే బీటా-కెరోటిన్, లుటీన్, అలాగే అకు కూరలు, గుడ్లలో జియాక్సంతిన్ ఉంటాయి. కెరోటినాయిడ్లు విశ్వసనీయ మూలం మెదడు బీటా-అమిలాయిడ్ నిక్షేపణను నిరోధిస్తాయి. ఫైబ్రిల్ ఏర్పడటాన్ని నెమ్మదిస్తాయని పలు పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ రెండూ చిత్త వైకల్యంతో సంబంధం కలిగి ఉంటాయి. లుటీన్, జియాక్సంతిన్ సెల్యులార్ సామర్థ్యాన్ని పెంచుతాయని పరిశోధనలు తెలిపాయి.

**లుటీన్, జియాక్సంతిన్ ఎంతో కీలకం:** శిశు అభివృద్ధికి లుటీన్, జియాక్సంతిన్ కీలకమని ఇతర పరిశోధనలు చూపిస్తున్నాయి. లుటీన్, జియాక్సంతిన్ అత్యధిక క్వార్టైల్‌లో ఉన్న మహిళలకు చెందిన పిల్లల్లో 38 శాతం తక్కువ దృష్టి లోపం ఉందని తేల్చారు. అధిక స్థాయి సీరం కెరోటినాయిడ్లు మహిళల అనారోగ్య ప్రమాదాలను తగ్గించగలవని అధ్యయనాలు చెబుతున్నాయి.

అండాశయ, రొమ్ము క్యాన్సర్, సార్కోపెనియా, చర్మం ముడతలు పడటం, తాపజనక ప్రేగు వ్యాధి, మల్టిపుల్ స్క్లెరోసిస్.

వంటి సమస్యలను అధిక స్థాయి సీరం కెరోటినాయిడ్లు దూరం చేస్తాయని వైద్యులు చెబుతున్నారు.

**కెరోటినాయిడ్స్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి:** లుటీన్, జియాక్సంతిన్ వంటి మంచి రంగు ఉండే కెరోటినాయిడ్లు ఆరోగ్యాన్ని చాలా మెరుగుపరుస్తాయి. మెదడు దాదాపు 60% కొవ్వుతో కూడి ఉంటుంది. ఇది ముఖ్యంగా ఆక్సీకరణ ఒత్తిడికి గురవుతుంది. ఏదైనా సంభావ్య నష్టాన్ని ఎదుర్కోవడానికి మెదడును రక్షించడానికి గుడ్లు మరియు ఆకుకూరలు వంటి ఆహారాల నుండి మన మెదడు సాధారణంగా లిపిడ్-కరిగే యాంటీఆక్సిడెంట్లను కలుపుతుంది. ఆధునిక ఆహారంలో ఈ యాంటీఆక్సిడెంట్లు అవసరమైన దానికంటే తక్కువగా ఉండటం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. ఆహారం నుండి తీసుకునే కెరోటినాయిడ్లు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ పోషకాలను సప్లిమెంట్స్ రూపంలో తీసుకుంటే అలాంటి ప్రభావమే ఉంటుందని చెప్పలేమని వైద్యులు అంటున్నారు.

**మహిళలకు లభించే ఇతర పోషకాలు:** కెరోటినాయిడ్లతో పాటు, పండ్లు, కూరగాయల రంగులకు ఫ్లేవనాయిడ్లు కూడా బాధ్యత వహిస్తాయి. మెనోపాజ్ తర్వాత మహిళలు కార్డియోవాస్కులర్ రిస్క్ ప్రొటెక్షన్‌ను కోల్పోతారు. టార్గెటెడ్ బయోయాక్టివిటీతో పోషకాల ద్వారా వారి వాస్కులర్ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం వృద్ధాప్యంలో మహిళల ఆరోగ్యానికి సహాయపడవచ్చు. మరింత వ్యాయామం చేయడం మరియు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటి సాధారణ జీవనశైలి అంశాలు కూడా ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకం.

**ఈ ఆహారాలు తీసుకుంటే మహిళలకు సంపూర్ణారోగ్యం:** క్యాప్సికంలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఎక్కువ క్యాప్సికం తినడం వల్ల చర్మం ముడతలు, పొడి బారడం తగ్గుతుంది. జలుబు, ఫ్లూ లాంటి వాటిని నివారించవచ్చు.

**బీట్ రూట్** : బీట్ రూట్ లు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీలు. బీట్ రూట్ లు కెమోథెరపీటిక్ లక్షణాలను ప్రదర్శిస్తాయి. బీట్ రూట్ లు జీవక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మానసిక స్థితిని పెంచడానికి సాయపడుతుంది.

**పాలకూర** : పాలకూర తీసుకోడం వల్ల అలెర్జీలు, గర్భధారణ, మధుమేహం, యోని ఇన్ఫెక్షన్లు, బరువు పెరగడం వంటి సమస్యలను నివారిస్తుంది. పాలకూర తింటే శరీరంలోని చెడు బ్యాక్టీరియాను పోగొడుతుంది.

**టమాటా** : టమాటాల్లో యాంటీ ఆక్సిడెంట్ల లైకోపీన్ ఉంటుంది. ఇది ఊపిరితిత్తులు, రొమ్ము, ఎండోమెట్రియల్, కడుపు, ప్రొస్టేట్ క్యాన్సర్లకు దారి తీసే నష్టం నుండి రక్షిస్తుంది.

**అరటి పండ్లు** : మెనోపాజ్ తర్వాత మహిళలకు స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ఈస్ట్రోజెన్ స్థాయిలు తక్కువగా ఉండటం వల్ల ఈ ప్రమాదం పొంచి ఉంటుంది. అరటి పండ్లలో పొటాషియం అధికంగా, సోడియం తక్కువగా ఉంటుంది.

# సబ్జా తీసుకుంటే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుందా..?



దేశంలో డయాబెటిస్ రోగుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. భారతదేశం ఎదుర్కొం టున్న ఛాలెంజ్‌లో డయాబెటిస్ ఒకటి. మన దేశంలో 20 -70 ఏళ్ల వయసు గల జనాభాలో 8.7% మంది షుగర్ వ్యాధితో బాధపడుతున్నారు. బిజీ లైఫ్‌స్టైల్, చెడు ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, నిద్రలేమి కారణంగా డయాబెటిస్ సమస్య ఎక్కువ అవుతోంది. ప్యాంక్రియాస్ తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయనప్పుడు, శరీరం.. ఉత్పత్తి చేసే ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించలేనప్పుడు డయాబెటిస్ సమస్య వస్తుంది. ఇన్సులిన్ తగినంత ఉత్పత్తి కాకపోయినా, సమర్థంగా పనిచేయకపోయినా రక్తంలో గ్లూకోజు స్థాయిలు పెరుగుతాయి. డయాబెటిక్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంచుకోకపోతే.. ప్రాణానికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుకోకపోతే.. కిడ్నీ, గుండె, ఊపిరితుత్తులు, కంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.


**శనగలు..** శనగలులో డైటరీ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా రాఫినోస్ అనే కరిగే ఫైబర్ శనగలులో పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది.

**ఆపిల్..** ప్రతిరోజూ యాపిల్ తింటే.. ఎన్నో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. డయాబెటిస్‌ను కంట్రోల్ చేయడానికి యాపిల్‌లో పోషకాలు సహాయపడతాయి. యాపిల్‌లో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. బ్లడ్ షుగర్ పెరగకుండా చేస్తుంది.

**బార్లీ..** బార్లీలో దాదాపు 6 గ్రాముల కరిగే ఫైబర్ ఉంటుంది. బార్లీ తీసుకుంటే.. కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్ తగ్గించడానికి సహాయపడుతుంది. బార్లీ మీ డైట్‌లో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి, ఇది వాపును కూడా తగ్గింస్తుంది.

**సబ్జా గింజలు..** సబ్జా గింజలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీవక్రియను తగ్గించి.. పిండి పదార్థాలను త్వరగా.. గ్లూకోజ్‌గా మార్చడాన్ని నియంత్రిస్తుంది. సబ్జా గింజలు, టైప్ 2 డయాబెటిస్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది, వారికి సూపర్ ఫుడ్‌గా పని చేస్తుంది.

# లిచి పండ్లు తింటే గుండె సమస్యలు తగ్గుతాయి



చైనాలో ఎక్కువగా పండే ఈ పండ్లు... చూడ్డానికి ఎర్రగా నిగనిగలాడుతూ నోరూరించే పండ్లు తినడానికి ఎంతో రుచికరంగా ఉంటాయి. అయితే వీటిని తినడం వల్ల బరువు కూడా తగ్గుతారని చెబుతున్నారు నిపుణులు. ఇందులో ఫైబర్ శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వీటిని తినడం వల్ల కొవ్వు కరుగుతుంది. ఈ పండులో ఐరన్, కాపర్ శాతం అధికంగా ఉంటుంది. దీంతో రక్తకణాలు వృద్ధి అవుతాయి. ఈ కారణంగా రక్తహీనత సమస్యతో బాధపడేవారు ఈ పండుని రెగ్యులర్‌గా తింటే ఆ సమస్య దూరమవుతుంది. లిచీ పండ్లు తినేవారు కాన్సర్, ఆర్థ్రైటిస్ వంటి సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. వీటిని తినడం వల్ల డయాబెటీస్ కూడా కంట్రోల్ అవుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.

**లిచి పండ్లలోని పోషకాలు..** ఈ పండ్లలో ఎక్కువ పోషకాలు ఉంటాయి. అయినప్పటికీ షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉండడం వల్ల తినాలా.. వద్దా అని ఆలోచిస్తారు.

లిచీలో ఎక్కువగా ఎపికాటెచిన్, బయోయాక్టివ్ అనే పోషకాలు ఉంటాయి. ఇవి చాలా ఆరోగ్య సమస్యల్ని దూరం చేస్తాయి. ఇది నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని ప్రోత్సహించే ఒలిగోనాల్ అనే సమ్మేళనాన్ని కలిగి ఉంటుంది. నైట్రిక్ ఆక్సైడ్ ఒక వాసోడైలేటర్.. ఇది రక్త నాళాలను విస్తరించి రక్త సరఫరా సరిగ్గా అయ్యేలా చేస్తాయి.

వీటిని రెగ్యులర్ గా తినడం వల్ల గుండె సమస్యలు దూరమవ్వడమే కాకుండా కాన్సర్ కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. కొన్ని కారణాలతో చాలా మంది వీటిని తినరు. కానీ, రెగ్యులర్‌గా తినడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. అయితే తినే ముందు ఓ సారి వైద్యుల సలహా తీసుకోవడం కూడా ముఖ్యమే. కారణం మీ పరిస్థితిని వారు అంచనా వేసి ఎంత మోతాదులో తినాలో సలహా ఇస్తారు.

లిచీ పండ్లలో కాపర్ ఉంటుంది. ఇది వెంట్రుకలని బలంగా చేసి ఎక్కువగా పెరిగేలా చేస్తుంది. కాపర్ పెప్టైడ్స్ ఫాలికల్స్‌ని విస్తరిస్తాయి. ఇది జుట్టు పెరుగుదలని ప్రోత్సహిస్తుంది. కాబట్టి జుట్టు సమస్యలతో బాధపడే వారు రెగ్యులర్‌గా తమ డైట్‌లో చేర్చుకోండి. దీని వల్ల ఫలితం కనిపిస్తుంది. లిచీలో రూటిన్ అనే బయోఫ్లేవనాయిడ్ పాలీఫెనాల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తనాళాలను బలపరుస్తుంది.

విటమిన్ సి కంటెంట్ ఎక్కువగా ఉండే ఈ పండు వడదెబ్బ తగలకుండా చేస్తుంది. ఇందులో ఎక్కువగా విటమిన్ సి, ఇ ఎక్కువగా ఉంటాయి. ఇవన్నీ కూడా ఎండ వల్ల వచ్చే చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి. చర్మ సమస్యలతో బాధపడేవారు ఏవేవో క్రీమ్స్ వాడే బదులు ఈ పండ్లని తీసుకోవడం చాలా మంచిది. వీటి వల్ల నేచురల్‌గా చర్మం కాంతులీనుతూ ఉంటుంది. వీటితో పాటు మంచి డైట్ కూడా మెయింటెయిన్ చేయాలి.

లిచీలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీనియోప్లాస్టిక్ లక్షణాలను ప్రదర్శించే ఫైటోకెమికల్స్ ఉంటాయి. అవి కణాల అసాధారణ పెరుగుదలను నియంత్రిస్తాయి. దీంతో కంటి శుక్లాల సమస్య తగ్గిపోతుంది. కాబట్టి హాయిగా వీటిని తినొచ్చు.

చూశారుగా ఎన్ని లాభాలు ఉన్నాయో వీటిని తినడం వల్ల. కాబట్టి వీటిని మీరు మీ డైట్‌లో చేర్చుకోండి. అయితే ఏదైనా సరే వైద్యుల సూచన మేరకు మోతాదులోనే తినడం ఉత్తమం. దీని వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు. ముందు నుంచే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకున్నవారవుతాం.

# మీ చీలమండలంలో ఈ మార్పులు కనిపిస్తే మీ గుండె ప్రమాదంలో పడినట్లే



గుండె జబ్బులు సైలెంట్ కిల్లర్. ఈ వ్యాధికి సంబంధించిన లక్షణాలు మరియు ప్రారంభ సమస్యలు ప్రారంభ దశలలో చాలా తేలికపాటివి, ఆరోగ్యకరమైన వ్యక్తి దానిని గుర్తించడం దాదాపు అసాధ్యం.

గుండె జబ్బు యొక్క అనేక సాధారణ లక్షణాలు ప్రమాదకరంగా అనిపించకపోవచ్చు, కానీ ఈ చిన్న సమస్యలు గుండె జబ్బుల వంటి తీవ్రమైన పరిస్థితులకు దారి తీయవచ్చు.

**చీలమండల వాపు గుండె జబ్బులకు సంకేతం :** ఉబ్బిన చీలమండలు మీరు ప్రస్తుతం చెల్లిస్తున్న దానికంటే మీ హృదయానికి ఎక్కువ శ్రద్ధ అవసరమని సూచించవచ్చు. మీరు దానిని ఎలా కనుగొంటారు? చీలమండలలో వివరించలేని వాపు, మరియు బాహ్య గాయాలు లేకుండా ఉబ్బిన చీలమండలు తేలికగా తీసుకోకూడదు. మరొక సాధ్యమయ్యే సూచిక ఏమిటంటే, వాపు ప్రాంతం వెచ్చగా అనిపిస్తుంది మరియు నొక్కినప్పుడు కొద్దిగా పొడుగుగా ఉండే గాడిని వదిలివేస్తుంది. అటువంటి పరిస్థితులలో చర్మం సాధారణ స్థితికి చేరుకోదు. ఉదాహరణకు, మీరు సాక్స్ ధరించినప్పుడు, మీరు మీ పాదాలకు గాడి లేదా గుంట ముద్రించవచ్చు. సాధారణంగా, మీరు మేజోళ్ళు తీసివేసిన వెంటనే ఈ ముద్రలు అదృశ్యమవుతాయి, అయితే ఈ ముద్రలు చాలా కాలం పాటు కొనసాగితే, మీరు వైద్యుడిని సంప్రదించాలి.

**పరిధీయ ఎడెమా** : ఈ పరిస్థితి తరచుగా పెరిఫెరల్ ఎడెమా వల్ల వస్తుంది. కణజాలంలో ద్రవం పేరుకుపోయినప్పుడు ఇది తరచుగా జరుగుతుంది. ఇది ఎక్కువగా చేతులు మరియు కాళ్ళపై కనిపిస్తుంది. ఈ స్థితిలో, చేతులు మరియు కాళ్ళు బరువుగా ఉంటాయి. పెరిఫెరల్ ఎడెమా తేలికపాటి ద్రవం నిలుపుదల సమస్యను సూచిస్తుంది లేదా గుండె జబ్బు వంటి మరింత తీవ్రమైన వ్యాధికి సంభావ్య సూచిక కావచ్చు. ఇది అలెర్జీ ప్రతిచర్యకు ప్రతిస్పందనగా కూడా సంభవించవచ్చు.

**పరిధీయ ఎడెమా యొక్క లక్షణాలు :** చీలమండ వాపు కాకుండా, పరిధీయ ఎడెమా యొక్క ఇతర లక్షణాలు చేతులు మరియు ముఖం యొక్క వాపు, ఎక్కువసేపు నిలబడి ఉన్న తర్వాత వాపు మరియు ఎక్కువసేపు కూర్చున్న తర్వాత వాపు, చర్మం సాగదీయడం, చర్మం రంగు మారడం, అసౌకర్యం మరియు కీళ్ల దృఢత్వం ఉన్న ప్రదేశాలు. కొన్నిసార్లు రోగి మెడ నొప్పి, స్పృహ కోల్పోవడం, మైకము మరియు వికారం అనుభవించవచ్చు.

గుండె జబ్బులు పరిధీయ ఎడెమాను సూచించవచ్చు పెరిఫెరల్ ఎడెమా గుండె వైఫల్యాన్ని సూచిస్తుంది. పంప్ చేసే రక్త పరిమాణం బలహీనపడినప్పుడు గుండె తీవ్రంగా ప్రభావితమవుతుంది. ఇది ఎడెమాకు దారితీసే కాలులో ద్రవం ఏర్పడటానికి కారణమవుతుంది.

గుండె జబ్బు యొక్క సాధారణ లక్షణాలు: నిరంతర దగ్గు శ్వాస ఆడకపోవుట వాపు వివరించలేని బరువు మార్పు మూడ్ స్వింగ్స్ మరియు గందరగోళం

పరిధీయ ఎడెమాతో సంబంధం ఉన్న ఇతర వ్యాధులు గుండె జబ్బులతో పాటు, పెరిఫెరల్ ఎడెమాతో సంబంధం ఉన్న ఇతర అనారోగ్యాలు అనారోగ్య సిరలు, లోతైన సిర రక్తం గడ్డకట్టడం, మూత్రపిండాల వ్యాధి, రక్తంలో తక్కువ ప్రోటీన్ మరియు కాలేయ వ్యాధి. ఇది ఎంఫిసెమా అనే తీవ్రమైన ఊపిరితిత్తుల పరిస్థితులకు కూడా దారితీయవచ్చు. రోగులలో పెరిఫెరల్ ఎడెమా యొక్క అత్యంత సాధారణ కారణం వృద్ధాప్యం, అయితే గుండె వైఫల్యం, మూత్రపిండాల వైఫల్యం మరియు కాలేయ వైఫల్యం వంటి ఇతర అంతర్లీన పరిస్థితులు కూడా ఈ పరిస్థితికి కారణం కావచ్చు.

గుండె ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి? ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం మరియు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం మాత్రమే కాకుండా, శరీరంలోని చిన్న మార్పులను కూడా పర్యవేక్షించాలి. కంటికి సాధారణ మరియు హానికరం అనిపించే లక్షణాలు ప్రమాదకరమైన వ్యాధుల ప్రారంభ స్థానం కావచ్చు. గుండె జబ్బులు ఒకేసారి రావు. లక్షణాలు శరీరం అంతటా కొనసాగుతాయి మరియు గుండె యొక్క సాధారణ పనితీరును నెమ్మదిగా మరియు స్థిరంగా ప్రభావితం చేస్తాయి. ఒక వ్యక్తి సమస్యలను ఎదుర్కొనే సమయానికి, అది చాలా ఆలస్యం కావచ్చు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, సరైన ఆహారం, వ్యాయామం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి మానవ గుండె యొక్క సరైన పనితీరుకు అవసరం.

# మీ పిల్లలు హైట్ పెరగాలంటే.. ఇది పెట్టండి..!



పిల్లలకు హెల్తీ, టేస్టీ ఆహారం ఇవ్వడం, తల్లిదండ్రులకు కొంచెం కష్టమైన పనే. పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి పోషకాహారం ఎంతో అవసరం. సంపూర్ణ పోషకాలు నిండిన ఆహార పదార్థాల్ని వారి రోజువారీ మెనూలో చేర్చాలని నిపుణులు చెబుతుంటారు. చిన్నారుల పోషకలోపం తీర్చడానికి.. టోఫు బెస్ట్ ఆప్షన్ అని నిపుణులు అంటున్నారు. టోఫు పోషకాల పవర్ హౌస్. టోఫులో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. దీనిలో చిన్నారులకు అవసరమైన ఆరోగ్యకరమైన ఫ్యాట్స్, కాల్షియం, ఫోలిక్ యాసిడ్, ఐరన్ పుష్కలంగా ఉంటుంది. టోఫులో ఇవే కాకుండా, మెగ్నీషియం, కాపర్, సెలీనియం, ఫాస్పరస్, జింక్, విటమిన్ B1 మెండుగా ఉంటాయి. దీనిని ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు. టోఫూ సోయాబీన్‌తో తయారు చేస్తారు.

టోఫు ప్రోటిన్ స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. వంద గ్రాముల టోఫులో 8.1 గ్రాముల ప్రోటిన్ ఉంటుంది. ప్రోటిన్ కండరాల నిర్మాణానికి చాలా అవసరం. రక్తం, ఎముకలు, ఎంజైమ్‌లు తయారు చేయడానికి ప్రోటిన్ సహాయపడుతుంది. శరీరంలో కొత్త కణాలు తయారు చేయడానికి ప్రోటిన్ అవసరం. చిన్నారులు చురుకుగా ఉండటానికి ప్రోటిన్ ఇంధనంలా పని చేస్తుంది. ప్రోటిన్ శరీరానికి శక్తిని అందిస్తుంది. మీ చిన్నారుల డైట్‌లో టోఫు చేర్చడం చాలా మంచిది. టోఫు, పన్నీర్‌లా ఉంటుంది కాబట్టి, మీ పిల్లలు దీనిని ఎంజాయ్ చేస్తారు. టోఫుతో రకరకాల వంటలు చేసి, మీ పిల్లలకు పెట్టండి.

**కాల్షియం..** టోఫులో కాల్షయం కూడా ఎక్కువగా ఉంటుంది. వంద గ్రాముల టోఫులో 421 mg కాల్షియం ఉంటుంది. కాల్షియం మీ చిన్నారుల ఎముకలు దృఢంగా చేయడానికి, వారి ఎదుగుదలకు సహాయపడుతుంది.

**ఐరన్..** మీ చిన్నారులను రక్తహీనత నుంచి రక్షించాలంటే, టోఫు మీకు బెస్ట్ ఆప్షన్. వారి డైట్‌లో టోఫు చేర్చండి. వంద గ్రామలు టోఫులో 3.35 mg ఐరన్ ఉంటుంది. శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను పంపిణీ చేయడానికి ఐరన్ అవసరం. మెదడు సరిగ్గా పనిచేయడానికి, హిమోగ్లోబిన్ తయారీలో ఐరన్ సహాయపడుతుంది.

**పొటాషియం..** పిల్లలకు టోఫు తినిపించడం వల్ల కండరాలు బలపడతాయి. కండారాలు స్ట్రాంగ్‌గా అవ్వడానికి టోఫు చాలా అవసరం. వంద గ్రాముల టోఫూలో 178 mg పొటాషియం ఉంటుంది. పొటాషియం హైపర్‌టెన్షన్‌ను తగ్గిస్తుంది, మినరల్ డెన్సిటీని పెంచుతుంది.

**మెగ్నీషయం..** టోఫులో ఉండే పోషకాలలో మెగ్నీషియం ఒకటి. మెగ్నీషియం శరీరంలోని ఎంజైమ్‌ల పనితీరును ప్రోత్సహిస్తుంది. తగినంత పరిమాణంలో మెగ్నీషియం తీసుకోవడం వల్ల హృదయనాళ వ్యవస్థను ప్రోత్సహిస్తుంది. ఎముకలను ఆరోగ్యంగా చేస్తుంది.

## అంగన్వాడీ హెల్పర్స్ కు టీచర్స్ గా ప్రమోషన్ ఇవ్వాలి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): అంగన్వాడి హెల్పర్స్ కు టీచర్స్ గా ప్రమోషన్ ఇవ్వాలని పార్వతీపురంప్రాజెక్టు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పార్వతీపురం ప్రాజెక్టులో గుణానపురం, గోపాలపురం, గోచక్క, చిన్న బొండపల్లిలో అంగన్వాడి హెల్పర్స్ అర్హులైన వారికి రెండు సంవత్సరాల నుండి జీవో ఉన్నప్పటికీ కూడా ప్రమోషన్స్ ఇవ్వలేదని అంగన్వాడి నాయకులు ధర్మవతి అన్నారు. సెంట్రల్ నిర్వహణ వర్కర్ పని హెల్పర్ పని నిర్వహించాల్సి వస్తుందని హెల్పర్సకు వెంటనే ప్రమోషన్ ఇచ్చి తమకు తగ్గించాలని మరియు హెల్పర్ను హెల్పర్ ను కూడా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి ఇందిరా మరియు హెల్పర్స్ స్రవంతి, సుహాసిని, పార్వతి ,శ్రీలత పాల్గొన్నారు.

# పేద వర్గాలకు భరోసా

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): బర్లి గ్రామంలో, ఎమ్మెల్యే అలజంగి జోగారావు కి గ్రామంలో ప్రజలు పూలమాలలు వేసి హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికి ప్రేమాభిమానాలు కురిపించిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలుఎమ్మెల్యే అలజంగి జోగారావు గడప గడపకి వెళ్లి ప్రజలను కలుసుకుని, వారు పొందిన సంక్షేమ పథకాలను తెలియచేస్తూ ప్రతీ గడపలో ప్రజల వద్దనుంచి దీవెనలు స్వీకరిస్తున్నారుబిబలిజిపేట రూరల్: బర్లి సచివాలయం పరిధిలో సోమవారం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంను చేపట్టడం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి గ్రామ ఎంపీటీసీ సభ్యులు గులిపిల్లి శారద, మాజీ జెడ్పీటీసీ పాలూరు నారాయణరావు, ఏఎంసి డైరెక్టర్ బుడితి కృష్ణమూర్తి, వైసీపీ సీనియర్ నాయకులు అల్లు మహేశ్వరరావు, గులిపిల్లి కృష్ణమోహన్, పలూరు సుగునాకర్, చప్ప జగ్గు నాయుడు, గ్రామ వైసీపీ సీనియర్ నాయకులు, పెద్దలు, ప్రజలు అంతా కలిసి ఎంతో అభిమానంతో ఊరు ప్రారంభంలో పూల మాలలుతో సత్కరించి తమ అభిమానాన్ని చూపిస్తూ గ్రామంలోకి ఘనంగా స్వాగతం పలికి ఎస్సి వీది వద్ద నుంచి గడప గడపకు కార్యక్రమం ప్రారంభం చేయడం



జరిగినది.ఎమ్మెల్యేఅలజంగి జోగారావు గడప గడపకు వెల్లి మన సీఎం వైయస్ జగన్ నాయకత్వంలో 3 ఏళ్ల పరిపాలన కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు కలిగిన ప్రయోజనాన్ని తెలియచేయడంతో పాటు ప్రతీ గడపలో ఆయా కుటుంబ సభ్యులు పొందుతున్న పథకాల వివరాలతో సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సంతకం చేసిన కరపత్రాన్ని స్వయానా ఎమ్మెల్యే చేతులు మీదుగా లబ్ధిదారులకు అందచేసి మన సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ని మీరంతా మనస్ఫూర్తిగా మరొకసారి దీవించాలి అని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని కోరడం జరిగినది. అలానే ప్రతీ గడప వద్దనా ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటుగా కొన్ని కొన్ని సమస్యలకు అక్కడికి అక్కడే పరిష్కారం చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల జడ్పిటిసి సభ్యులు అలజంగి రవికుమార్, ఎంపీపీ గుడివాడ నాగమణి, వైస్ ఎంపీపీ వెలిది సాయిరాం, బేవర హేమలత, మండల పార్టీ అధ్యక్షులు పి మురళి కృష్ణ, మండల సీనియర్ నాయకులు తప్పిడ ప్రసాద్, గుడివాడ జగన్, సర్పంచ్లు కురిటి వెంకటరమణ, అలజంగి సుందరరావు, కురిటి మోహనరావు, నగిరి పాపారావు, వై జాను, రెడ్డి కైలాష్, గంట సింహాచలం, రంబ శ్రీనివాసరావు, గోళ్ళు సత్యన్నారాయణ, ఉప సర్పంచ్ పిరిడి శేషగిరి, ఎంపీటీసీ సభ్యులు సంబాన భాస్కరరావు, అలజంగి రాజ్ మోహన్, పిఎసిఎస్ చైర్మన్ జీ పకీరు నాయుడు, గుడుపూరు గంగయ్య, స్టేట్ బిసి కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ శ్రీనివాసరావు, మండల అధికారులు ఎంపిడిఓ భాను మూర్తి, ఏంఆర్ఓ వివిఎస్ఎస్ శర్మ, ఏపిఎం ఉమామహేశ్వరరావు, ఏపిఓ కేశవరావు, ఏఓ ఏం శ్రావణ్, వివిధ శాఖల అధికారులు, వైసీపీ సీనియర్ నాయకులు రౌతు రమణ, బోనంగి తమ్మీ నాయుడు, కిల్లాడ గోపి నాయుడు, యామల దాసు, సత్యవరపు వాసు, ఏ పోలినాయుడు, గుల్ల లక్ష్మణరావు, జీ కృష్ణమూర్తి, పి గౌరీ నాయుడు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి గా చంద్రశేఖర్



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): విజయనగరం జిల్లా గిరిజన సంక్షేమ/ సాధికారిత అధికారిగా చంద్రశేఖర్(నాని) గారి నూతనంగా బాధ్యతల చేపట్టారు నూతన అధికారి గారికి గిరిజన విద్యార్థి సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ నేపథ్యంలో గిరిజన, విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని, విజయనగరం కేంద్రంలో ఉన్న మరమ్మతులు చేపడుతున్న కళాశాల వసతి గృహం గిరిజన విద్యార్థులకు ఇవ్వాలని, గిరిజన భవనం గిరిజన సంక్షేమ ఆద్వర్యంలో ఉంటు గిరిజన సమావేశాలకు ఉపయోగంలో ఉండాలని అధికారి గారికి సంఘ నాయకులు పల్ల సురేష్, బాబురావు, శివ, రాయుడు, కృష్ణ వేణి తదితరులు వినతిపత్రం అందజేశారు.

# స్పందనకు వినతుల వెల్లువ



పార్వతీపురం,మన్యం, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 75 వినతులు వచ్చాయి. జిల్లా నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో అర్జీలను అందజేశారు. స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జెసి ఓ.ఆనంద్, సబ్ కలెక్టర్ భావన, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు స్వీకరించారు. జియ్యమ్మ వలస మండలం,రామినాయుడు వలస నుండి బద్దీ లక్ష్మి తనకు తాత్కాలిక సదరన్ మంజూరు చేశారని, దాని వల్ల తనకు ఎటువంటి ఉపయోగం లేదని అందువల్ల శాశ్వత సదరన్ సర్టిఫికెట్ ను మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామం నుండి రెడ్డి సుభద్ర సదరన్ లో తనకు ఎటువంటి పర్సెంటేజ్ రాలేదని సమస్యను పరిష్కరించాలని కోరారు. కొమరాడ నుండి కోళ్ల సాంబమూర్తి పార్వతీపురం నుండి కూనేరు వరకూ నైట్ హాల్ట్ బస్ సౌకర్యం ను కల్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. పార్వతీపురం నుండి బూరాడ అమ్మడమ్మ తాను కూలీ అని 1.93 సెంట్ల భూమి ఉన్నదని రేషన్ కార్డు తీసేసారని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. సీతానగరం మండలం రంగంపేట గ్రామం రెవెన్యూ పరిదిలో 185/1 సర్వే నెంబర్ లో 7 ఎకరాల 68 సెంట్ల ఉమ్మడి భూమి ఉన్నదని దానిని సబ్ డివిజన్ చేసి రికార్డ్ లో నమోదు చేయాలని కోట.ప్రసాదరవు కోరారు. పార్వతీపురం 8 వ వార్డులో చెరువు ను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టి, రోడ్డును కూడా వేస్తున్నారని వారిపై చర్యలు కె. అఖిల్ కోరారు. పార్వతీపురం మండలం అడ్డాపు శిల నుండి సూర్ల సూరయ్య పారిశుధ్య కార్మికులకు జీతాలు రావడం లేదని, డ్యూటీ అయిపోయిన తరువాత కూడా బియో మెట్రిక్ వేయించుకోవడం లేదని సమస్యను పరిష్కరించాలని కోరారు. పార్వతీపురం మండలం బాల గుడబ నుండి బడి తాత బాబు భూమి ఎక్కువగా ఉన్నదనిరేషన్కార్డునురద్దుచేశారని ,పునఃరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై. సత్యం నాయుడు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, పంచాయతి రాజ్ ఇఇలు ఓ. ప్రభాకర రావు, ఎం.వి.జి. క్రిష్ణాజి, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యా శాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు, జిల్లా వృత్తి విద్యా అధికారి డి.మంజుల వాణి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా మలేరియా అధికారి కె. పైడి రాజు, జిల్లా ప్రధాన అగ్ని మాపక అధికారి కె. శ్రీను బాబు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సేవా ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందన సభ



పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పట్టణంలో 2021-2022 విద్యా సంవత్సరం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ మరియు పదవతరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిలకు శ్రీ సూర్యరాయ విధ్యానంద గ్రంథాలయం, మన ఊరు మన బాధ్యత స్వచ్చంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేసి సత్కరించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాదం సూర్యప్రకాష్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. విద్యార్థిని తల్లి తండ్రులు మాట్లాడారు.అనంతరం చిన్నారులను శాలువా కప్పి జ్ఞాపిక, నగదు పురస్కారం మరియు ఆరోగ్యరామ ఆయుర్వేద కిట్ అందచేసి సత్కరించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కొండేపూడి శంకర్రావు, అల్లవరపు నగేష్, RRBHR ప్రిన్సిపాల్ వి. కేశవరావు, ప్రముఖ రచయిత ర్యాలీ ప్రసాద్, పి సత్యరామచంద్రరావు, విద్యార్థులు, మరియు విద్యార్థునుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు సరఫరా చేయాలి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): :పార్వతీపురం మన్యం,రైతు భరోసా కేంద్రాల్లో రైతులు ఎంతమంది వు 0టే అందరికీ సరిపడే విధంగా ఎరువుల ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మదరావు డిమాండ్ చేసారు, పార్వతీపురం సీపీఐ ఆఫీసులో మాట్లాడుతూ, రైతులకు సరిపడే విధంగా ఎరువులు సరఫరా చేయాలి,, తప్ప రైతుల ఎక్కువమంది ఉంటే ఎరువులు తక్కువగా ఇస్తే అది ఎంతవరకు ఉపయోగపడుతుందన్నారు, జిల్లాలో వేలాదిమంది రైతులు ఉంటే కేవలం వందల్లో బస్తాల డీఏపీ తెచ్చి ఆన్లైన్ లొ భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ పది సే 0ట్లు నుండి పది ఎకరాల వరకు భూమి కలిగిన ప్రతి రైతుకు గాను ఒక బస్తా డిఎపి ఇస్తే ఎంతవరకు ఉపయోగపడుతుందన్నారు,

రైతు భరోసా కేంద్రాలు లక్షలకొలది డబ్బులు ఖర్చుపెట్టి బాగా ముస్తాబుచేసిన ఆ దిశగా పురుగుల మందులు:: ఎరువులు:: విత్తనాలు పూర్తిస్థాయిలో రైతు భరోసా కేంద్రాల్లో అందకపోతే దాని యొక్క ఉపయోగం ఏమిటని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాముకావున వెంటనే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు పూర్తిస్థాయిలో ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు, రైతే ఈ దేశానికి రాజు రైతే ఈ దేశానికి వెన్నుముక అని పాలకులు పదేపదే బల్లగుద్దుతూ చెప్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకుంటామని కబుర్లు తప్ప ఆ దిశగా మన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని చేప్పుతూ ,మీరు ప్రైవేటు కంపెనీల వద్దకు గానీ ఇతర వ్యక్తుల వద్ద గానీ ఎరువులకోసం విత్తనాలకోసం పురుగుల మందు కోసం వెళ్లనక్కర్లేదు అంటూ అట్టహాసంగా లక్షల కొలది డబ్బులు ఖర్చుపెట్టి రైతు భరోస కేంద్రాలు ప్రతి పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయడం జరిగిందని అయితే ఈ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సరిపడా ఎరువులుగానీ విత్తనాలు గానీ

పురుగుల మందు గానీ ఎటువంటివి ఇతర ఎరువులు కూడా ఇచ్చే పరిస్థితి లేదని

మరి ఇలాంటి సందర్భంలో రైతు భరోస కేంద్రాలు దేనికి ఉపయోగపడుతున్నాయని కావున వెంటనే రైతులకు సరిపడా ఎరువులన్నీ కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందజేసి అన్నివిధాలుగా ఆదుకోవాలని

డిమాండ్ చేసారు, ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి టీ జీవన్, జిల్లా సమితి సభ్యులు సింహాద్రి దుర్గారావు పాల్గొన్నారు.

## వీధి వర్తకుల రుణాన్ని 20 వేలకు పెంచుతారా?

న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి స్వానిధి పథకం కింద వీధి వర్తకులు, చిల్లర వ్యాపారులకు ప్రస్తుతం ఇస్తున్న 10 వేల రూపాయల పెట్టుబడి రుణాన్ని 20 వేల రూపాయలకు పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా అని వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరిని ప్రశ్నించారు. రాజ్యసభలో సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ పీఎం స్వానిధి పథకం కింద ప్రస్తుతం మంజూరు చేస్తున్న 10 వేల రూపాయల పెట్టుబడి రుణాన్ని 20 వేల రూపాయలకు పెంచడం వలన వీధి వర్తకులు, చిల్లర వ్యాపారులు తమ వ్యాపారాన్ని విస్తరించుకుని మరింత ఆదాయం పొందే అవకాశం ఉంది. తద్వారా దేశీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) పెరుగుదలకు వారు దోహద పడతారు. కాబట్టి వారికిచ్చే పెట్టుబడి రుణాన్ని 20 వేల రూపాయలకు పెంచే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా అని ప్రశ్నించారు. వీధి వ్యాపారులు, చిల్లర వర్తకులను సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేస్తూ దేశ జీడీపీలో వారి వాటాను కచ్చితంగా ఆవిష్కరించే దిశగా పీఎం స్వానిధి పథకాన్ని ప్రభుత్వం వినియోగించు కుంటుందా అని కూడా ప్రశ్నించారు.

విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జావబిస్తూ పీఎం స్వానిధి పథకం కింద అర్హులైన వీధి వ్యాపారులందరికీ రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కరోనా బారినపడి ఉపాధి కోల్పోయిన వీధి వ్యాపారులు, చిల్లర వర్తకుల ఉపాధికి భద్రత కల్పించే లక్ష్యంతో 2020లో ప్రారంభించిన పీఎం స్వానిధి పథకం కింద దేశంలో ఇప్పటికే 32 లక్షల మంది వీధి వ్యాపారులకు 3648 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. వడ్డీ వ్యాపారుల కోరల నుంచి వీధి వ్యాపారులు, చిల్లర వర్తకులకు విముక్తి కల్పించడం కూడా పథకం లక్ష్యాలలో ఒకటి. వీధి వ్యాపారుల చట్టం కింద పట్టణ వీధి వ్యాపారులతో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

పీఎం స్వానిధి కింద రుణాల కోసం దరఖాస్తున్న చేసుకున్న వీధి వ్యాపారుల్లో 25 శాతం మందికి రుణాలు మంజూరు చేయకుండా బ్యాంకు అధికారులు తిరస్కరించారని, పెండింగ్లో ఉన్న పైళ్ళతో కలిపితే ఈ సంఖ్య ఇంకా ఎక్కవగానే ఉంటుందన్న విజయసాయి రెడ్డి మాటను మంత్రి అంగీకరిస్తూ ఇది కేంద్ర పరిధిలోని అంశం కాదని అన్నారు. రుణాల మంజూరుపై ఆయా బ్యాంకులు నిర్ణయం తీసుకుంటాయి. సంబంధిత శాఖల మంత్రులు ఈ విషయమై బ్యాంకు అధికారులతో చర్చిస్తున్నట్లు తెలిపారు. గతంలో రుణాలు మంజూరు చేసేందుకు కట్ ఆఫ్ తేదీ ఉండేది. ఇప్పుడు అది లేదు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రుణాలు మంజూరు చేసి వీధి వ్యాపారుల ను అనధికార అర్థిక వ్యవస్థ నుండి సాంప్రదాయక ఆర్థిక వ్యవస్థలోకి తీసుకు వచ్చి జీడీపీతో జోడించడం జరుగుతుందన్నారు.

## ఆదివాసీ దినోత్సవ వేదికకు స్థల పరిశీలన



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం (సీతంపేట), ఆగస్టు 1 : ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని సీతంపేటలో నిర్వహించుటకు వేదికను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పరిశీలించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి డా.బి.నవ్య, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, సబ్ డివిజనల్ పోలీసు అధికారి శ్రావణితో కలిసి సోమవారం వివిధ స్థలాలను పరిశీలించారు. రాష్ట్ర స్థాయి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా మల్లి గురుకులం, సీతంపేట ఐటిడిఎ, ఉన్నత పాఠశాల ప్రాంగణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో మొదటిసారిగా జరుగుతున్న పెద్ద కార్యక్రమం అని విజయవంతంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. సభా వేదికను చక్కగా తీర్చిదిద్దాలని, ఎక్కువ మంది ఆదివాసీలు హాజరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఆదివాసీ కళా రూపాలు, ఆదివాసీ వంటకాలు, పంటలు, పరికరాలు, సామగ్రి తదితర అంశాలను ప్రదర్శించాలని ఆయన చెప్పారు. ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, వర్షాకాలం దృష్ట్యా తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు గుమ్మా నగేష్, కార్యనిర్వహక ఇంజనీర్ జి.మురళి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్, సబ్ ఇన్స్పెక్టర్ బి.ప్రభావతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 75 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుందాం



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ పిలుపు కరపత్రం, ప్రచార కార్యక్రమాల విడుదల.పార్వతీపురం సుందరయ్య భవన్లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీన భారత స్వాతంత్ర ఉద్యమంలో జరిగిన ప్రజా పోరాటాలు ఉద్యమాలు వివరించేందుకు, సిపిఎం పార్టీ ప్రచార ఆందోళన కార్యక్రమాన్ని ప్రకటించింది. 10వేలు కరపత్రాలు, గోడ పత్రికలు ప్రచారం, సభలు సమావేశాలు, సదస్సులు ర్యాలీలు, నిరసనలు,14న మానవహరాలు, జన జాగరణ 15తేదిన జాతీయ జెండా లు ఎగురవేసి రాజ్యాంగ పీఠిక పై ప్రతిజ్ఞ లు అన్ని మండలాల్లో, గ్రామాలు లో చేపట్టాలని పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి.వేణు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.గంగునాయుడు,వై. మన్మధరావు, వి.ఇందిర.తెలిపారు. భారత దేశం మొత్తం ఒక రాజ్యంగా లేదు. రాజులు, నవాబులు పాలనలో వేరు వేరు రాజ్యాలుగా ఉండేది. పాలకులు నిరంతరం రాజ్య విస్తరణ కాంక్షతో యుద్ధాలు చేసేవారు. ఓడిన రాజు సామంత రాజయ్యేవాడు. రాజు బలహీనపడితే సామంతులు తిరుగుబాటు చేసి రాజులుగా ప్రకటించుకొన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ ఆక్రమించే వరకు ఇదే భారత దేశ రాజకీయ చిత్ర పటం.

విశాలమైన భారత్ ను అంత చిన్న దేశం ఆక్రమణకు నాటి రాజులు, నవాబులు కారణం. ఝాన్సీ, టిప్పు సుల్తాన్ వంటి కొద్ది మంది మినహా రాజులు, నవాబులు ఒకరికి ఒకరు వ్యతిరేకంగా బ్రిటన్ కు సహకరించి దేశం మొత్తం అప్పజెప్పేసారు. భారత దేశాన్ని మొదట ఆక్రమించుకున్నది ఈస్ట్ ఇండియా కంపెనీ బ్రిటన్ కాదని గుర్తించాలి. ఈస్ట్ ఇండియా కంపెనీ కంటే బలమైన అనేక బహుళజాతి కంపెనీలను ఆహ్వానించి దేశానికీ ముప్పు లేదు అనుకోడం అవివేకం. చరిత్ర తెలియకపోవడమే. ప్రస్తుతం బిజెపి విధానాలు కార్పొరేట్ లకు అమెరికా కు అమ్మకం పెట్టింది. పాలానికి సాధించిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి దేశభక్తులు మని ప్రచారం చేశారు దీనిని ప్రజలంతా ఖండించాలని కోరారు

## తల్లిపాల వారోత్సవాల పై ర్యాలీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం చినబోయగూడెం హరిజనవాడలో గల అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారో త్సవంలో భాగంగా సోమవారం గవరపాలెంలో ర్యాలీనిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ ప్రభావతి మాట్లాడుతూ. ఈరోజు నుంచి ఏడో తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాలు జరుగుతాయని తెలి పారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు పట్టాలని ఆ పాలు బిడ్డకు మొదటి టీకా అని అన్నారు . తప్పనిసరిగా ఆరు నెలల పాటు బిడ్డకు తల్లిపాలు పట్టాలని తెలియజేశారు. కార్య క్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ లక్ష్మి ,కె నిర్మల. ఎస్ బి సి సి జిల్లా సమన్వయకర్త ఎం. లిఖిత పరిమళ, వాసవయ్య మహిళా మండల ఎన్జీవోస్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఎం. గీతాంజలి, అంగన్వాడీ సిబ్బంది ఎస్. పుష్ప ,బి లతా మంగేష్ ,తల్లులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ వివి రామరావుకు ఘనమైన నివాళులు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఏ ఐ టి యు సి జాతీయ ఉపాధ్యక్షులు వి వి రామారావు గారి ప్రధమ వర్ధంతి చింతపల్లిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో లో ఏ ఐ టి యు సి అల్లూరి జిల్లా కన్వీనర్ జల్లి రాజబాబు పాల్గొని మాట్లాడుతూ రామారావు గారు ఏ ఐ టి యు సి జాతీయ ఉపాధ్యక్షులు గాను, ఆలిండియా పోర్ట్ అండ్ డాక్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా, విశాఖ స్టీల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా, విశాఖ పోర్ట్ ట్రస్టీ గా, విశాఖ పోర్ట్ అండ్ హార్బర్ యూనియన్ అగ్రనాయకులు గా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ముఖ్యమైన భూమిక పోషించతమ్ జరిగిందని అన్నారు. 74 ఏళ్ల వయసులో అనారోగ్యం బారిన పడి ప్రాణాలు విడవడం కార్మిక లోకానికి తీరని లోటుగా భావిస్తున్నామని అన్నారు. ఆయన విద్యార్థి దశ ఏఐఎస్ఎఫ్ నుండి ఏఐటియూసి వరకు తన జీవితకాలం ప్రజా ఉద్యమాలలోనే ఉంటూ చివరి శ్వాస విడిచే వరకూ ప్రజల పక్షాన పోరాడినటువంటి గొప్ప వ్యక్తి వి వి రామారావు గారు. వరల్డ్ ఫెడరేషన్ ట్రేడ్ యూనియన్ WFTU ప్రతినిధిగా అనేకమార్లు ఇతర దేశాలలో జరిగే సమావేశాలకు హాజరు కావడం జరిగిందని అన్నారు. వి వి రామారావు గారి ఇ ప్రథమ వర్ధంతి కార్యక్రమం అనంతరం చింతపల్లి మండలం భవన నిర్మాణ కార్మికుల సంగం ఏఐటియుసి అనుబంధం ఆధ్వర్యంలో చింతపల్లిలో వినయక భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు లోవ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటియుసి అల్లూరి జిల్లా కో-కన్వీనర్ అమర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల యొక్క పెండింగ్లో ఉన్న 32000 కి పైగా క్లైమ్స్ వెంటనే విడుదల చేయాలని జీవో నెంబర్ 17న రద్దుచేసి దారి మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులు2800 కోట్ల రూపాయిలు వెంటనే విడుదల చేయాలని 1966 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గా భవన నిర్మాణ కార్మికులకు అందాల్సిన సంక్షేమ బోర్డు నిధులు వెంటనే భవన నిర్మాణ కార్మికులకు చేరవేయాలని అన్నారు. అలానే భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని మానుకోవాలని వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. 38 రకాల భవన నిర్మాణ కార్మికులను ఆదుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి వారికి సమాచార హక్కు చట్ట ప్రకారం రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల కు సంబంధించి మూడు సంవత్సరాల నుండి క్లైమ్స్ ఎన్ని పెండింగ్లో ఉన్నాయని,ఎన్ని సహజ మరణాలు జరిగాయని, ఆక్సిడెంట్ మరణాలు ఎన్ని, అంగవైకల్యంతో సంబంధించినవి ఎన్ని ఉన్నాయని, ఎన్ని క్లైమ్స్ పెండింగ్లో ఉన్నాయని వివరాలు కోరగా రాష్ట్ర శాఖ దగ్గర భవన నిర్మాణ కార్మికులకు సంబంధించినటువంటి సమాచారం లేదని తిరిగి మళ్ళీ జవాబు పంపించటం ఎంత సిగ్గుచేటుగా ఉన్నది అని అర్థమవుతున్నదని అన్నారు. జిల్లా స్థాయి అధికారుల దగ్గర మీ సమాచారం తీసుకొండని నిర్లక్ష్య వైఖరి చూపించడం రాష్ట్ర అధికారులకు సరైనది కాదని అన్నారు. రానున్న కాలంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించబోతున్న మని అలానే న్యాయ పోరాటం పోరాటం కూడా చేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక భవన నిర్మాణ కార్మికుల సంగం ఏఐటియుసి అనుబంధం కార్యదర్శులు నాగేష్ ,చిన్న అబ్బాయి, కోశాధికారి రామకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పోటీలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లిబెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ఆదివారం, సిమ్మింగ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ జి రామ్మూర్తి హాజరై పోటీలను ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో క్లబ్బు చైర్మన్ బొడ్డేడ ఆదినారాయణ ,అధ్యక్షులు బుద్ధ రమణాజీ ,కార్యదర్శి భీమరశెట్టి మహాలక్ష్మి నాయుడు, కోశాధికారి విల్లూరి కాశీ విశ్వేశ్వర రావు, కర్రీ ఆనంద్, పెంటకోట నర్సింగరావు , బుద్ధ శ్రీనివాసరావు. పి ఎస్ అప్పారావు. బుద్ధ బల్లమ్మ నాయుడు ,బుద్ధ శివ జనార్ధన్ .నూక అప్పారావు మల్ల రామారావు. పిల్ల రామకృష్ణ. ప్రేమ్ కుమార్. రాజేష్. శ్రీను. పి వి సత్యనారాయణ .పెంటకోట సుబ్రహ్మణ్యం .పాల్గొన్నారు.

# నాడు నేడు పనుల్లో జాప్యాన్ని ఉపేక్షించను



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** మనబడి నాడు నేడు రెండవ దశ పనుల ప్రక్రియలో జాప్యం చేస్తే ఉపేక్షించనని ఐటిడిఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ హెచ్చరించారు . సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో డుంబ్రిగుడ ముంచంగిపుట్టు మండలాల ఎంపిడిఓలు , గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ అధికారులు , సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఒక రోజు వర్క్షాపు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన బడి నాడు నేడులో మంజూరైన పాఠశాలల అభివృ ద్ధికి అవసరమైన అంచనాలను ఇంజనీరింగ్ అసిస్టెంటు రూపొందించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు లాగిన్కు పంపించాలన్నారు . ఇంజనీరింగ్ అధికారులు డి ఇ ఓ లాగిన్కు పంపించి అక్కడ నుండి జిల్లా కలెక్టర్కు పంపించి పరిపాలనా పరమైన అనుమతులు పొంది పనులు ప్రారంభించాలన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు త్వరిత గతిన బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలని ఆదేశించారు . అందరూ సమన్వయంతో పనిచేసి పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్ది రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు . దుంబ్రిగుడ మండలంలో 47 పాఠశాలలకు 38 పాఠశాలలకు బ్యాంకు ఖాతాలు ప్రారంభించారని మిగిలిన తొమ్మిది పాఠశాలలకు వెంటనే బ్యాంకు ఖాతాలు తెరవాలన్నారు . ముంచంగిపుట్టు మండలంలోని 49 పాఠశాలలకు 15 పాఠశాలలకు బ్యాంకు ఖాతాలు ప్రారంభించాల్సి ఉందన్నారు . ఎంపిడి ఓలో ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకుని బ్యాంకులను సంప్రదించి ఖాతాలు ప్రారంభించాలని ఆదేశించారు . బ్యాంకు ఖాతాలు తెరిస్తే ప్రభుత్వం రివాల్వింగ్ ఫండ్ జమచేస్తుందన్నారు . రివాల్వింగ్ ఫండ్ జమచేసిన పాఠశాలల్లో పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు . అదే త్వరితగతిన పనులు విధంగా అంగన్వాడీ భవన నిర్మాణాలు , అదనపు తరగతి గదులను పేర్కొన్నారు . బ్యాంకు ప్రారంభించి నిర్దిష్టమైన సమయానికి పూర్తి చేయాలని తెరవడంలో సమస్యలుంటే తనదృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామన్నారు . పత్రికా ప్రకటన ఖాతాలు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ . కొండలరావు , ఇఇలు కె . వేణుగోపాల్ , డివి ఆర్ ఎం రాజు , దుంబ్రిగుడ ఎంపిడి ఓ భాగ్యారావు , ముంచంగిపుట్టు ఎంపిడి ఓ కుమార్ , రెండు మండలాల డిఇలు , ఎటిడబ్ల్యూ ఓలు , ఎం.ఇ.ఓలు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## కార్మిక కుటుంబాలకు ఇల్లు పట్టాలు ఇవ్వాలని వినతి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** చిట్టివలస జూట్ మిల్ క్వార్టర్స్ కార్మిక కుటుంబాలకే చెందాలని సిఐటియు ఆధ్వర్యంలో భీమిలి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. చిట్టివలస జూట్ మిల్ క్వార్టర్స్ సంబంధించి సర్వే నెంబర్ 35 లో 12 ఎకరాల 35 సెంట్లు ప్రభుత్వ భూమి కలదని ఈ విషయం అందరికీ తెలిసినదే సర్వే నంబర్ 35 భూముల్లో చిట్టివలస జూట్ మిల్లు క్వార్టర్స్ కలదు. ఈ క్వార్టర్స్లో కార్మిక కార్మిక కుటుంబాలు గత 40, 50 సంవత్సరాల నుండి నివాసముంటున్నారు. ఈ భూమి ప్రభుత్వానిది కాబట్టి మీరు ఎందుకు ఖాళీ చేయకూడదు. సంబంధిత వివరాలతో రాతపూర్వకంగా తెలియజేయాలని నోటీసులు వేశారు. 40, 50 సంవత్సరాలుగా చిట్టివలస జూట్ మిల్ క్వార్టర్స్లో జీవిస్తున్న కార్మిక కుటుంబాలని 15 రోజుల్లోగా నివాసం ఉంటున్న కార్మిక కుటుంబాలు సమాధానం ఇవ్వాలని, స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నుండి నోటీసులు వచ్చిన నేపథ్యంలో యొక్క నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి నివాసముంటున్న కార్మిక కుటుంబాల్ని ఎవరో ఉంటున్న ఎవరు ఉంటున్న ఇల్లు వారికే సొంతం చేసి పట్టాలు ఇవ్వాలని, ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో ఆర్డీవో ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్. అప్పలనాయుడు, సిఐటియు ఉపాధ్యక్షులు రవ్వ నర్సింగ్ రావు, సిఐటియు నాయకులు ది. బాబాజీ, సీనియర్ కార్మిక నాయకులు సింగడు అప్పారావు చిట్టివలస జూట్ మిల్ క్వార్టర్స్లో నివాసం ఉంటున్న కార్మిక కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఆర్డీవో కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.

# మొద్దు నిద్రలో జీవీఎంసీ అనకాపల్లి జోన్ అధికారులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో విలువైన మునిసిపల్ స్థలాలలోను, చెరువు గర్భంలోను ఆక్రమణదారులు పక్కా ఇల్లు నిర్మిస్తున్నా సంబంధిత శాఖ అధికారులు తమకు సంబంధం లేనట్టు చూస్తున్నారు తప్పఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా విచారకరమని పైడారావు ఆవేదన వ్యక్తం చేశారు.

టౌన్ సర్వేనెంబర్ 10 84 చెరువు గర్భం లో ఇల్లు నిర్మిస్తున్నారని రాత పూర్వకంగా గా కంప్లైంట్ చేసినా పత్రికలో ప్రకటనలు వచ్చినా వాటిపై చర్య తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో పట్టణ ప్రజలకు అర్థం కావడం లేదు.

ప్రభుత్వ స్థలాలలో బోర్డులు పెట్టాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన వారికి చీమకుట్టినట్టు కూడా లేదని వాళ్ల స్వప్రయోజనాలే చూసుకుంటున్నారు కానీ విలువైన భూములు అన్యాక్రాంతమవుతున్న పట్టించుకోవడంలేదని పైడారావు విమర్శించారు.

అధికారులు పట్టణ అభివృద్ధి సమస్యలపై దృష్టి పెట్టకుండా తమ ఇష్టారాజ్యంగా జవాబు దారితనం లేకుండా వ్యవహరిస్తున్నారని పైడారావు అన్నారు.అధికారులు ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని లేకపోతే మున్సిపల్ అధికారుల అవినీతిపై పోరాటం చేస్తామని విల్లూరి పైడారావు అన్నారు.

## ముఖ్యమంత్రి పాలనలోనే అభివృద్ధి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఏపీ ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పతివాడ వెంకట లక్ష్మి జగనన్న చేపట్టిన మనబడి నాడు నేడు ద్వారా సంజీవ్ నగర్ కాలనీ లో ఎం పి.పి ఎస్ 60 లక్షలు, జోడు గొల్లపాలెం 16 లక్షలు, రుషి కొండ దగ్గర వాడపల్లి 94 లక్షలు , గర్ల్స్ హాస్టల్ , స్కూల్ కు 27 లక్షల 50 వేలు , గుడ్ల వాణి వాని పాలెం స్కూల్ కి 60 లక్షలు ,ఎం పి.పి ఎస్ రుషి కొండ 16 లక్షలు, ఎండాడ హైస్కూ లు కోటి 92 లక్షలు 12 రూమ్స్, మరమత్తులు కు మంజూరు చేశారని తెలిపారు . ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఏ. ఈ నాగ సత్యనారాయణ , పదో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు , జాషువా యుగంధర్, దుర్గారావు, పాల్గొన్నారు.

# మధ్య నిషేధం పై అమర్నాథ్ పిల్లి మొగ్గలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మంత్రి అమర్నాథ్ మద్యనిషేధం మా మేనిఫెస్టో లేదని చెప్పడం దయ్యాలు వేదాలు వర్ణించడం విధంగా ఉందని నాగ జగదీష్ అన్నారు. ఓట్ల కోసం మద్యనిషేధాన్ని దశలవారీగా రద్దు చేసి ప్రజలకు ముఖ్యంగా మహిళలకు న్యాయం చేసి తీరుతానని కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతుందని మానవ సంబంధాలు ధ్వంసమై పోతున్నాయని అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు దశలలో రద్దు చేసి మద్యాన్ని ఫైవ్ స్టార్ హోటల్ కే పరిమితం చేస్తానని చెప్పిన పెద్దమనిషి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. అబద్ధాల,దగా,మోసం వీరి నిత్య జీవితం లో భాగమైపోయాయి అని వర్గాల వారిని ఎలా మోసం చేయాలని పేద ప్రజలను ఎలా దోచుకోవాలి అని ఇసుక, గ్రావెల్,మట్టి ని దొంగ మార్గంలో ఎలా దోపిడి చేయాలని భూ కబ్జా చేయడం కొండల పిండిని చేయడం అమర్నాథ్ వైసిపి నాయకులు దురాగతాలు అన్నీ కూడా ప్రజలు గమనిస్తున్నారని జగదీష్ అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెత్తపై పన్ను వెయ్యమని విలువ ఆధారిత ఇంటి పన్ను వెయ్యమని 200 యూనిట్లు పైగానే కరెంటు పేద ప్రజలకు ఉచితంగా ఇస్తానన్న మాట మరియు ఆర్టీసీ బస్సు రేట్లు పెంచమని ప్రజా వ్యతిరేక విధానాలు మేనిఫెస్టో లో ఉన్నాయా అమర్నాథ్ ఇప్పటికైనా మీ స్థాయికి తగ్గ మాట్లాడితే బాగుంటుందని మసిపూసి మారేడుకాయ చేసి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే భవిష్యత్తులో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని జగదీష్ అన్నారు. విలేకరుల సమావేశంలో బొడ్డేడ మురళి మల్ల గణేష్ దూలం ప్రసాద్ త దితరులు పాల్గొన్నారు.

## లక్ష పుష్పాలంకరణలో శ్రీ నూకంబిక అమ్మవారు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీనుకాంబికా అమ్మవారు లక్ష పుష్పలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారి ఆలయంలో వేద పండితులు జాడ జగదీష్ శర్మ ఆధ్వర్యంలో హోమాలు నిర్వహించారు. లక్ష పుష్పాలతో అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బుద్ధ లక్ష్మి నగేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం జగన్మోహనరెడ్డికి రెండు కళ్లు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అభివృద్ధి, సంక్షేమం జగన్మోహనరెడ్డికి రెండు కళ్లు వంటివి అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. కశి%శి%కోట గ్రామంలో 67 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు అయ్యాయి. లబ్దిదారులకు వీటిని మంత్రి అమర్నాథ్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ కశి%శి%కోట మొత్తంమీద 321 మందికి పింఛన్లు ఇస్తున్నామని చెప్పారు. 2019 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 38 లక్షల మందికి పించనులు ఇచ్చేవారని, జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత 62 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, గత ప్రభుత్వం వున్న పింఛన్లు తీసేస్తే, జగన్మోహనరెడ్డి అర్హులైన వారందరికీ పించను ఇచ్చారని అమర్నాథ్ గుర్తుచేశారు. పించను తీసుకుంటున్న వారు జగన్ను తమ సొంత బిడ్డగా చూసుకుంటున్నరని మంత్రి అమర్నాథ్ అన్నారు. ప్రతీ నెల ఒకటో తేదీన లబ్ధిదారులకు ఇంటికే పించను అందిస్తున్న ఘనత జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికే దక్కింది అని అమర్నాథ్ చెప్పారు.కార్యక్రమంలో వై కాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం పై అవగాహన సదస్సు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇ.ఆర్.ఓ (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి) ఎస్. వెంకటేశ్వర్లు, ఆర్. డి. ఓ. భాష్కరరెడ్డి ఓటరు గుర్తింపు కార్డు నకు ఆధార్ ను అనుసంధానం చేసే కార్యక్రమముపై పొలిటికల్ పార్టీ లకు ఆర్. డి. ఓ. కార్యాలయం లో అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక విలేకర్లు కు వివరాలు తెలిపారు. ఫారం 6బి లో ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర జత చేసి తహసీల్దార్ వారి కార్యాలయం లో అందచేయాలి అన్నారు. అలాగే ఆన్ లైన్ లో కూడ చేసుకో వచ్చునని తెలిపారు. ఈ నెల నుండి నాలుగు నెలలు ఈ ప్రోసెస్ జరుగుతుందని ఇ. ఆర్. ఓ. ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీ. డి. పి. పార్టీ నుండి గంటా నూకరాజు, బి. నీలకంఠం, వై. ఆర్. సి. పి. నుండి మైల్లిపల్లి షణ్ముఖరావు , బి. జె. పి. నుండి కంటుభుక్త రామానాయుడు, వాసుపల్లి శ్రీహరి, సి. పి. ఏమ్. నుండి ఆర్. ఎస్. ఎన్. మూర్తి,, ఎస్.. అప్పలనాయుడు, రవ్వ నర్సింగరావు, ఎలక్షన్ డి. టీ. శ్రీనివాస్, వి. ఎల్. ఓ. అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్ట్‌లో బ్యాంకులకు ఎన్ని రోజులు సెలవులో

ఆగస్ట్ 1: (సోమవారం) Drukpa Tshe-zi Festival (సిక్కింలో మాత్రమే బ్యాంకులకు సెలవు)

ఆగస్ట్ 7: (ఆదివారం) (వారాంతపు సెలవు)

ఆగస్ట్ 9: మొహర్రం (బ్యాంకులకు సెలవు)

ఆగస్ట్ 11: రక్షాబంధన్ (దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు)

ఆగస్ట్ 13: రెండో శనివారం (వీక్లీ హాలిడే)

ఆగస్ట్ 14: ఆదివారం (వారాంతపు సెలవు)

ఆగస్ట్ 15: స్వాతంత్ర్య దినోత్సవం (దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు)

ఆగస్ట్ 16: పార్సీ న్యూ ఇయర్ (ముంబై, నాగ్‌పూర్‌లో బ్యాంకులకు సెలవు)

ఆగస్ట్ 18: జన్మాష్టమి (దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు)

ఆగస్ట్ 21: ఆదివారం (వారాంతపు సెలవు)

ఆగస్ట్ 27: నాలుగో శనివారం (దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు)

ఆగస్ట్ 28: ఆదివారం (వారాంతపు సెలవు)

ఆగస్ట్ 31: వినాయక చవితి (దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు)

ఇదిలా ఉండగా జాతీయ మీడియా సంస్థల్లో కొన్ని మీడియా సంస్థలు తొమ్మిది రోజులు మాత్రమే సెలవని, 11 రోజులు సెలవని, మరికొన్నింటిలో 13 రోజులు మాత్రమే సెలవులని వార్తలను ప్రచురించాయి. దీంతో.. ఖాతాదారులు గందరగోళానికి లోనయ్యారు. రాష్ట్రాల వారీగా బ్యాంకు సెలవుల్లో మార్పు ఉంటుందని ఖాతాదారులు గమనించగలరు. బ్యాంకులకు సెలవులు ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లో బ్యాంకింగ్ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయి.

## ఐటీ రిటర్న్స్ దాఖలు చేయకపోతే పెన్షనర్‌కు నష్టమే

చాలామంది పెన్షనర్లు బ్యాంకులో ఫారం 16పై సంతకం చేయడం ద్వారా సీనియర్ సిటిజన్‌షిప్ రాయితీని క్లెయిమ్ చేస్తూ IT రిటర్న్‌లను దాఖలు చేయరు. కానీ వారు గుర్తించని విషయం ఏమిటంటే, IT దాఖలు చేయకపోవడం ద్వారా వారు ఇక్కడ దిగువ పేర్కొన్న ఒక ప్రధాన సదుపాయాలపై సున్నా పన్ను రిటర్న్‌లను కోల్పోతారు. .

**పెన్షనర్ ప్రమాద మరణం** : చాలా మంది పెన్షనర్లు రిటర్న్‌లను దాఖలు చేయడంలో వెనుకాడతారు, అయితే, పెన్షనర్ ఏదైనా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో IT రిటర్న్‌లను దాఖలు చేయడం వల్ల పెన్షనర్ల కుటుంబానికి గొప్ప ప్రయోజనం ఉంటుందని చూపే ముఖ్యమైన సమాచారం ఇక్కడ ఉంది.

మోటారు వాహనాల చట్టం, 1988లోని సెక్షన్ 166 ప్రకారం (2013 అక్టోబర్ 31, 2013 నాటి SLP (C) నం. 1056 నాటి 2008 సివిల్ అప్పీల్ నం. 9858 ప్రకారం సుప్రీం కోర్టు తీర్పు), ప్రమాదంలో మరణించిన పింఛనుదారుని కుటుంబానికి అతను లేదా ఆమె గత మూడేళ్లుగా ఐటీ రిటర్న్‌లు దాఖలు చేసినట్లయితే, గత మూడేళ్ల సగటు ఆదాయానికి 10 రెట్లు అర్హులు.

ఉదాహరణకు, ఒక పెన్షనర్ యొక్క నెలవారీ పెన్షన్ 25000/- అయితే అతని వార్షిక ఆదాయం 3,00,000. మూడు సంవత్సరాల పాటు అతని సగటు ఆదాయం కూడా 3,00,000 అని తేలికగా లెక్కిస్తే, అతని కుటుంబానికి ప్రభుత్వం నుండి 10 రెట్లు 3 లక్షలు - 30, 00, 000 రూపాయలు లభిస్తాయి. ఐటి రిటర్న్‌లు మినహా ఇతర రుజువులను కోర్టు అంగీకరించదు. కాబట్టి, పెన్షనర్ క్రమం తప్పకుండా ఐటి రిటర్న్‌లను దాఖలు చేయడం, ప్రమాదవశాత్తు మరణించిన పింఛనుదారుని/ఆమె కుటుంబానికి పెద్ద ఆర్థిక ఉపశమనం అందించడంలో సహాయపడుతుంది.

ఈ ప్రయోజనం గురించి సమాచారం లేకపోవడం వల్ల IT రిటర్న్‌లను ఫైల్ చేయడంలో విఫలమైతే, అతని మరణంతో పెన్షనర్ కుటుంబానికి భారీ నష్టం జరుగుతుంది.

# అర్హత ఉన్నవారందరికీ పింఛన్



**విజయనగరం:** అర్హత ఉన్న వారందరికీ పింఛన్ మంజూరు చేయడం తమ ప్రభుత్వ విధానమని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అర్హతే ప్రామాణికంగా, పార్టీలతో సంబంధం లేకుండా, అర్హులైన ప్రతీఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గుర్ల మండలం ఎస్ఎస్ఆర్ పేటలో కొత్తగా మంజూరైన 18 పింఛన్లను, ఆయన ఇంటింటికీ స్వయంగా వెళ్లి పంపిణీ చేశారు. జిల్లాకు కొత్తగా సుమారు 11,848 పింఛన్లు మంజూరయ్యాయని, వాటిని కూడా 1వ తేదీనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లుకు అదనంగా నెలకు రూ.3.08 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లుతో కలిపి నెలకు 2,80,668 పింఛన్లు ఇవ్వడం జరుగుతోందని, దీనికి సుమారుగా రూ.70.52 కోట్లు ఖర్చు అవుతోందని చెప్పారు. 1వ తేదీనే పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

1. టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-22-23-WC-11, తేదీ: 28.07.2022

పని పేరు: వాల్తేరు యొక్క కామన్ పాయింట్, డీజిల్ లోకో షెడ్ (DLS) వద్ద 33/11 KV పవర్ సప్లయినకు పవర్ సప్లయి యొక్క రిహాబిలిటేషన్.

టెండరు విలువ: ₹ 30,83,352/-, బయానా: ₹ 61,700/-. పూర్తి చేయు కాలం: 90 రోజులు

2. టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-22-23-WC-12, తేదీ: 28.07.2022

పని పేరు: KK లైను నందు జగదల్‌పూర్ మరియు దంతేవారా స్టేషన్లు వద్ద హై లెవెల్ ప్లాట్ ఫారంలు మరియు దంతేవారా స్టేషన్ వద్ద ప్లాట్ ఫారం షెల్టర్ యొక్క ఎలక్ట్రిఫికేషన్.

టెండరు విలువ: ₹ 11,61,439.90, బయానా: ₹ 23,200/-. పూర్తి చేయు కాలం: 90 రోజులు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 26.08.2022న 1330 గంటలకు, టెండరు తెరచు తేదీ & సమయం: 26.08.2022న 1600 గంటలకు

ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఏదైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (G), వాల్తేరు

PR-342/N/22-23


# ప్రతి ఇంటికి భరోసా

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం, మన్యం,వై సి పి ప్రభుత్వం ప్రతి ఇంటికి భరోసా ఇస్తుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సారథ్యంలో బర్లి గ్రామంలో నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్ళినప్పుడు కొత్త పింఛన్లు మంజూరు అయిన ఆయా కుటుంభాలకి వైయస్అర్ కొత్త పింఛను అందచేస్తు అర్హతే ప్రామాణికంగా తీసుకుని ఏటువంటి అవినీతికి, బందు ప్రీతికి, పార్టీలకు అతీతంగా మీ అందరికీ ఆర్థికంగా అండగా తమ ప్రభుత్వం నిలవడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలుపుతూ మన సీఎం వైఎస్ జగన్మోహ న్రెడ్డి ని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని కోరుకున్నారు. గ్రామంలో రెండవ పూట గడప గడపకు కార్యక్రమం కొనసాగు తున్నది. ఈ కార్యక్రమంలో ప్రజా



ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సరిహద్దుల్లోని సైనికులకు పెద్ద రిలీఫ్

దేశ సరిహద్దుల్లో కాపలాకాస్తున్న సైనికులకు పెద్ద రిలీఫ్ దొరికిందనే చెప్పాలి. ప్రపంచంలోనే రెండో అత్యంత చల్లని ప్రాంతంగా లడ్డాఖ్ లోని ద్రాస్ ప్రాంతంగా రికార్డుల్లో ఉంది. ఇక్కడ ఏడాది పొడవునా అత్యంత చల్లగా ఉంటుంది. చలికాలం వర్షాకాలంలో అయితే దాదాపు మైనస్ 30 డిగ్రీల్లో ఉంటుంది చలి. ఇక్కడ ఎంతచల్లగా ఉంటుందంటే వేడినీళ్ళు పంపుల్లో నుండి బక్కెట్లో పడిన వెంటనే వాడుకోకపోతే మళ్ళీ గడ్డకట్టిపోతాయట.

అంతటి చలిప్రాంతంలో మన సైనికులు 24 గంటలూ 365 రోజులు కాపలా కాస్తునే ఉంటారు. మైనస్ 30 డిగ్రీల చలిలో కాపలా కాయటమంటే మామూలు విషయంకాదు. ఇలాంటి సైనికులకు వెచ్చదనం కల్పించటం కోసమే ప్రముఖ విద్యావేత్త సోనమ్ వాంగ్ చుక్ నాయకత్వంలో ఒక భవనం నిర్మితమైంది.

అదికూడా పూర్తిగా స్వదేశీ టెక్నాలజీ డిజైన్ తో నిర్మితమవ్వటం గమనార్హం. కార్గిల్ కొండల్లో 10800 అడుగుల ఎత్తున పదిమంది సైనికులు పడుకోవటానికి వీలైనంత విశాలంగా కొత్త భవనాన్ని నిర్మించారు.

ఈ భవనంలో వాడిన టెక్నాలజీ కారణంగా ఏడాదిపొడవునా వెచ్చగానే ఉంటుంది. పంట వ్యర్థాలు లడ్డాఖ్ మట్టి కలిపి తయారుచేసిన ఇటుకలను భవనం నిర్మాణంలో ఉపయోగించారు. నాగ్ పూర్ కేంద్రంగా పనిచేస్తున్న లోక్ మత్ ఫౌండేషన్ ఈ భవనాన్ని నిర్మించింది. అత్యంత చలిప్రాంతాల్లో కాపలాకాసే సైనికుల్లో విశ్రాంతి తీసుకునే వారికోసం ఈ కొత్త భవనం అందుబాటులోకి వచ్చింది.

ప్రయోగాత్మకంగా తయారైన ఈ భవనం ఫీడ్ బ్యాక్ ఆధారంగా మరిన్ని భవనాలను నిర్మించాలని లోక్ మత్ ఫౌండేషన్ డిసైడ్ అయ్యింది. నిజానికి ఇలాంటి భవనాలు ఎన్నింటిని నిర్మించినా సైనికులకు ఏమాత్రం



సరిపోవన్నది వాస్తవం.

ఎందుకంటే సరిహద్దురేఖ పొడవునా కొన్నివేలమంది సైనికులు 24 గంటలూ కాపలాకాస్తుంటారు. కాకపోతే ఇన్నివేలమంది సైనికులకు ఇలాంటి భవనాలను అందులోను పర్వతప్రాంతాల్లో నిర్మించటమంటే కూడా కష్టమే. కాకపోతే అవకాశమున్నంతలో మరిన్ని భవనాలను నిర్మించేందుకు ఫౌండేషన్ ప్రయత్నిస్తోంది.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

# కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

# జిల్లాలో "హర్ ఘర్ తిరంగ" కార్యక్రమాలు ఘనంగా నిర్వహిద్దాం: జిల్లా కలెక్టర్



**అనకాపల్లి , (విశాఖ సమాచారమ్):** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా "హర్ ఘర్ తిరంగ " కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రతి ఇంటిపై, దుకాణాలు, కార్యాలయాలలో అన్ని ప్రాంతాల్లో ఘనంగా త్రివర్ణ పతాకం ఎగరవేయాలని ఆగస్ట్ 1 నుండి 15 వరకు వివిధ కార్యక్రమాలు దేశ స్వాతంత్ర్య స్ఫూర్తితో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టంశెట్టి ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. సోమవరం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు హర్ ఘర్ తిరంగ కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాల సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా దేశభక్తిని, జాతీయ భావాన్ని పెంపొందించేలా పలు కార్యక్రమాలు రూపకల్పన చేసి నిర్వహించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిందని , ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని రోజు వారీ సమగ్రమైన కార్యాచరణను రూపొందించిందని బహుముఖ ప్రచార వ్యూహంతో ప్రజలకు అవగాహన కల్పించే దిశలో ప్రచారపత్రికల్లో ప్రకటనలు, ర్యాలీలు నిర్వహించాల్సి ఉంటుందని, స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించడం తదితర వాటిని ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని తెలిపారు. ఈ అంశానికి సంబంధించి సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రచారం చేసి ప్రజలలో అవగాహన చైతన్యం కలిగించాలని సూచించారు.

ఆగస్ట్ 1 నుండి 15 వరకు వివిధ కార్యక్రమాల రూపకల్పన చేశారని అందులో దేశభక్తి చాటి చెప్పే సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, ప్రసంగాలు, నాటికలు, ఇలా పలు కాంపిటీషన్లు ఏర్పాటు చేసి మన స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ రోజు జిల్లాలో గ్రామ వార్డు సచివాలయం సిబ్బంధి ద్వార ప్రజల్లో చైతన్యం కలిగెల ప్రచారం నిర్వహించడం జరుగుతుందని,ఆగస్ట్ 2 వ తేదీన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జన్మ దినాన్ని పురస్కరించుకుని కార్యక్రమాలు నిర్వహించాలని, అదే విదంగా ఆగస్ట్ 1 నుంచి 15 వరకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలి అని ఆధేశించారు.

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుటకి అన్నీ రాకాలుగా ఏర్పాట్లు చేయలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి , రెవెన్యూ అధికారి వెంకట రమణ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమైన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నర్సింగిబిల్లిలో సోమవారం వైకాపా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొని, గ్రామం అంతటా విస్తృతంగా పర్యటించారు. ప్రతీ గడపకు వెళ్ళి అక్కడి లబ్ధిదారులను ఆప్యాయంగా పలుకరించి, వారికి మంజూరైన పథక ప్రతిని అందచేశారు. దారి పొడవునా మహిళలు మంత్రి అమర్నాథ్ కు అపూర్వ స్వాగతం పలికారు. హారతులు ఇచ్చారు. వృద్ధ మహిళల వద్దకు వెళ్లి వారి కుశల ప్రశ్నలు అడిగి, అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు...జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ఇస్తున్న లబ్ధి గురించి వారికి వివరించారు. ఇదిలా వుండగా గ్రామాల్లో నెలకొన్న మురికి కాలువల సమస్యను స్థానికులు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, కాలువల నిర్మాణానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. అలాగే తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మండుటెండను కూడా లెక్క చేయకుండా మంత్రి అమర్నాథ్ గడప గడపకు వెళ్లారు. ఈ సందర్భంగా కొంతమంది మహిళలు అమర్ నాథ్ కు రాఖీలు కట్టారు.

అనంతరం మంత్రి అమర్నాథ్ నర్సింగిబిల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1.8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అదనపు భవనాలకు శంకుస్థాపన చేసిన శిలాఫలకాలను మంత్రి అమర్నాథ్ ఆవిష్కరించారు. ఈ స్కూల్లో నాడు నేడు కింద ఆధునీకరి%శి%చిన భవనాన్ని మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, కసింకోట మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు కసింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, మలసాల కిషోర్ , రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి,సర్పంచ్ కోన అరుణ నాగేశ్వరరావు, స్కూల్ చైర్మన్ సేనాపతి నాగలక్ష్మి బాబురావు, కే వి వి సత్యనారాయణ, సేనాపతి నారాయణరావు,కోన సోమునాయుడు, మజ్జి గణేష్, మజ్జి ప్రకాష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అధిక సంఖ్యలో మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహప్రవేశాల పండుగలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రం లో టిడ్కో గృహప్రవేశాల పండగలు జరుపుకొంటున్నామని కర్నూల్ జిల్లా పర్యటనలో భాగముగా సోమవారం ఏ.పి.టిడ్కో చైర్మెన్. జమ్మాన ప్రసన్న కుమార్ పేర్కొన్నారు.నేడు కర్నూల్ లో ఏ.పి.టిడ్కో ద్వారా నిర్మిస్తున్న వై.ఎస్.ఆర్.జగనన్న నగర్ జిం3 గృహ సముదాయాల ప్రారంభోత్సవమునకు విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి అంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ శాఖా మాత్యులు .ఆదిమూలపు సురేష్ఆర్థిక శాఖా మాత్యులు బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి , అంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ శాఖా మాత్యులు గుమ్మినూరు జయరాం, పార్లమెంటు సభ్యులు ఎస్.సంజీవ్ కుమార్ ,శాసన సభ్యులు ఎం.ఎస్.హాఫీజ్ ఖాన్ ,కాటసాని రామ్ భూపాల్ రెడ్డి డాక్టర్.వై.సుధాకర్ మేయర్ డాక్టర్. బి.వై.రామయ్య తో కలిసి టిడ్కో గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.పైఈ కార్యక్రమంలో కర్నూల్ పట్టణంలో నిర్మాణంలో ఉన్నటువంటి 10,000 గృహాలలో నేడు 4500 మంది టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు వారికి సంబంధించిన ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలను తాళాలను మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డిగారు, గుమ్మినురు జయరాం గారు మరియు శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమములో భాగముగా లబ్ధిదారులను ఉద్దేశించి మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నాయకత్వములో పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం అనేది అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని తెలియజేస్తూ టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులకు సంబందించి రిజిస్ట్రేషన్ ఫీజు మొత్తము ప్రభుత్వమే భరించే విధముగా నిర్ణయం తీసుకోవడం అనేది పేదల పట్ల ముఖ్యమంత్రి కి ఉన్నటువంటి అభిమానంనకు నిదర్శనమని తెలియజేయడం జరిగింది, జనవరి 2023 నాటికి రాష్ట్రం మొత్తంమీద సుమారుగా 2 .62లక్షల గృహాలను లబ్ధిదారులకు అందించే విధంగా కార్యాచరణను రూపొందిస్తున్నామని తెలియజేయడం జరిగిందితదుపరి మంత్రివర్యులు ,పార్లమెంట్ సభ్యులు,శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు టిడ్కో ఛైర్మెన్ మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేసి భారత దేశములో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధముగా ఒక్క రూపాయి కే హౌసింగ్ పథకము లో పేదలకు మేలు జరిగే విధముగా అనేక సంక్షేమ పథకాలలో విప్లాత్మకమైన మార్పులు తీసుకువచ్చి పేదల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అటువంటి మన ముఖ్యమంత్రి గారే రాబోయే మూడు దశాబ్దల పాటు ఉండాలని ఆవిధముగా ప్రజలందరూ ఆశీర్వదించాలని కార్యక్రమము నకు విచ్చేసినటువంటి లబ్ధిదారులను కోరడం జరిగింది అంతే కాకుండా టిడ్కో గృహాల వద్ద బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తూ వన్ మిలియన్ మొక్కలునాటే కార్యక్రమమును పురపాలక శాఖా మంత్రి గారి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు కర్నూల్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ భార్గవ తేజ టిడ్కో డైరెక్టర్ లు శ్రీమతి నాగేశ్వరమ్మ రాఘవరావు చీఫ్ ఇంజనీర్ గోపాలకృష్ణ రెడ్డి సుపరెంటెండింగ్ ఇంజనీరింగ్ జి.రాజశేఖర్, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్.రవి కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రతిభా పురస్కారాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా సభ్యులు పిల్లలకు మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేయనున్నట్లు ఫోరం అధ్యక్షులు, స్కాలర్ షిప్స్ కమిటీ చైర్మన్ గంట్ల శ్రీనుబాబు తెలిపారు.. సోమవారము ఇక్కడ డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో కార్యవర్గ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎల్ కేజీ నుంచి ఇంటర్మీడియెట్ వరకు స్టేట్,సీబీఎస్ఈ సిలబస్ లకు సంబంధించి స్కాలర్ షిప్స్ అందజేయడం జరుగుతుందన్నారు,. అంతేకాకుండా ఇంజనీరింగ్ లో ప్రతిభ కనబర్చిన ఒకరిద్దరు విద్యార్థులను కూడా గుర్తించి వారికి కూడా ప్రత్యేక అవార్డులు అందజేస్తామన్నారు.. కావున జర్నలిస్టుల పిల్లలు సంబంధిత మార్కుల జాబితా, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, పూర్తిచేసిన దరఖాస్తుతో కలిపి ఈ నెల 5వ తేదీలోగా ప్రెస్ క్లబ్ కార్యాలయం పనివేళల్లో అందజేయాలన్నారు.. గడువు ముగిసిన తరువాత దరఖాస్తులు తీసుకోవడం జరగదన్నారు.. ఇప్పటికే పలువురు జర్నలిస్ట్ లు తమ పిల్లలు వివరాలు అంద చేశారన్నారు.. త్వరలో మీడియా అవార్డ్ లు అదేవిధంగా త్వరలో ప్రతిభకు ప్రోత్సాహం పేరిట మీడియా అవార్డులను ప్రదానం చేయనున్నట్లు అవార్డుల కమిటీ చైర్మన్ ఆర్ నాగరాజు పట్నాయక్ తెలిపారు.. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు త్వరలో విడుదల చేస్తామన్నారు.. ఆగస్టు నెలాఖరులో ఆయా కార్యక్రమాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.. మెరిట్ స్కాలర్ షిప్ లకు , అవార్డుల కమిటీకి సంబంధించి ఉపాధ్యక్షులు నానాజీ, జాయింట్ సెక్రటరీ (ఇంఛార్జి కార్యదర్శి) దాడి రవికుమార్, కోశాధికారి పి ఎస్ మూర్తి,పలువురు కార్యవర్గ సభ్యులు కో చైర్మన్ లుగా వ్యవహరిస్తారన్నారు.. నార్ల వెంకటేశ్వరరావు భవన్ (విజేఫ్, వినోద వేదిక) మరమ్మ త్తులు త్వరలోనే పూర్తి చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నామని శ్రీను బాబు తెలిపారు..సమావేశములో కార్య వర్గ సభ్యులు ఇరోతి ఈశ్వర రావు, ఎమ్మెస్సార్ ప్రసాదు, పైలా దివాకర్, డేవిడ్, పి. వరలక్ష్మి, దొండ గిరిబాబు, సనపల మాధవ్, శేఖర మంత్రి ,, గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో జివిఎంసి కార్యాలయానికి చేరుకున్న నగర మేయర్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** కాలుష్య నియంత్రణలో భాగంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోనికి ఎటువంటి వాహనాలకు అనుమతి లేనందున నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సోమవారం ఉదయం ఆరిలోవ లోని క్యాంప్ ఆఫీస్ నుండి నడుచుకుంటూ అక్కడకు దగ్గరలో ఉన్న బస్టాప్ కి చేరుకొని బస్సులో ప్రయాణించి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని "స్పందన" కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణలో భాగంగా జివిఎంసి ప్రధాన కార్యాలయం లోనికి ప్రతి సోమవారం వాహనాలను అనుమతించడం లేదని, అందుకు జివిఎంసి ఉన్నతాధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, జివిఎంసి పనులపై వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సామాన్య ప్రజలు మా ప్రయత్నాన్నికి సహకారం అందిస్తున్నారని తెలిపారు. నగరంలో వారంలో ఒకరోజు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలు పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఒక్కరోజు తమ సొంత వాహనాలను విడనాడి ప్రజా రవాణా ద్వారా తమ తమ ఆఫీసులకు వెళ్ళేటట్లు ఆయా సంస్థల యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలుగా ఎంపికపై నాకు మరింత బాధ్యత చేకూరింది



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు గా ఎన్నికైన ఇళ్లపు వరలక్ష్మి ని ఘనం గా సన్మానించారు. పద్మ మార్కండేయ సేవా సంఘం, పెదమడక, అగనంపూడి కమిటీ సభ్యులు.

సంఘం గౌరవా అధ్యక్షులు కొలిపాక అప్పా రావు అధ్యక్షత సోమవారం ఆమెను కలిసి పలు సమస్యలపై చర్చించి మరింత సేవలు అందించే విధంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు స్టాండింగ్ కమిటీ సభ్యురాలుగా ఎంపిక చేయడంపై మరింత బాధ్యత చేకూరిందని , స్థానిక ప్రజలకు చేరువగా స్థానిక సమస్యలను పరిష్కరించే మార్గంలో ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అద్యక్షలు దొడ్డి దేముడు కార్యదర్శి బేతా హనుమంత రావు, ఉపాధ్యక్షులు గంధోలి పైదికొండ, కోశాధికారి గందోలి వెంకట రమణ, దొడ్డి ప్రసాద్, కొలిపాక ప్రవీణ్ కుమార్, కొలిపాక భరత్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.